


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

నూతన సంవత్సర శుభాకాంక్షలు
2025
పాఠకులకు, పాత్రికేయులకు, మార్కెటింగ్ సిబ్బందికి, రిపోర్టర్ సోదరులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 118 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 7 జనవరి 2025 | పేజీలు : 12 | వెల : 2/-



## 'ఆరోగ్యశ్రీ సేవలు బంద్'పై తీవ్ర ఉత్కంఠ!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్య సేవ)ను సంబంధిత నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఉచిత ఓపీ, ఉద్యోగుల ఆరోగ్య పథకం సేవలు నిలిచిపోనున్నాయనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ మేరకు ఏపీ నెట్ వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ అధ్యక్షుడు కే విజయ్ కుమార్ కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వానికి డెడ్ లైన్ విధిస్తున్నట్లు తెలిపారు. బకాయిలు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్య సేవ)లో ఉచిత ఓపీ, ఉద్యోగుల ఆరోగ్య పథకం సేవలు (ఈ.హెచ్.ఎస్.) నిలిచిపోనున్నాయి! ఈ విషయాలపై స్పందించిన విజయ్ కుమార్... ఆరోగ్యశ్రీ

మిగతా 2

## కొక్కొరొకో
### సంక్రాంతి పందేనికి వేళయింది



3

## గోలి శ్యామలను అభినందించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు బంగాళా ఖాతంలో వారం రోజుల పాటు 150 కిలో మీటర్లు ఈది ఘనతను సాధించిన కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన శ్రీమతి గోలి శ్యామలను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఘనంగా సత్కరించారు. వయసుతో నిమిత్తం లేకుండా విశాఖలో మొదలుపెట్టి ఈదుకుంటూ విజయవంతంగా కాకినాడకు చేరుకోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆమెకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. సముద్రాలను ఈదడం హాబీగా పెట్టుకున్న ఆమె ధైర్య సాహసాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ కొనియాడారు.

## 3 రోజుల పాటు కోనసీమ క్రీడోత్సవం

### ఆటలతో ఆరోగ్యం పేరిట జిల్లాలో ఆటల పోటీల నిర్వహణ జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వంవాయిస్ న్యూస్ :** 22 మండల కేంద్రాలలో 4,5,6 తరగతుల విద్యార్థులకు ,7,8,9 తరగతుల విద్యార్థులకు వేరువేరు విభాగాలలో ఆటల పోటీల నిర్వహణ అథ్లెటిక్స్ తో పాటు బ్యాడ్మింటన్ క్రికెట్ కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలు జనవరి 22,23,24 వ తేదీల్లో అమలాపురంలో మండల స్థాయిలో గెలుపొందిన విజేతలకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహణ. పిల్లలలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు జిల్లాలో ఈ వినూత్న కార్యక్రమం. మంగళవారం నుంచి జిల్లాలో మూడు రోజులపాటు "కోనసీమ క్రీడోత్సవం ఆటలతో ఆరోగ్యం" పేరిట ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేటితరం పిల్లలు ఆటలు ఆడక నిత్యం సెల్ ఫోన్ తోనే సమయం గడుపుతూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని.. పిల్లలలో క్రమశిక్షణ అలవరిచేందుకు ,ఆరోగ్యం పెంపొందించేందుకు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నతపాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు వేర్వేరు విభాగాలలో జనవరి 7 ,8, 9వ తేదీల్లో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 4,5,6 తరగతులు చదువుతున్న విద్యార్థులకు అథ్లెటిక్స్ లో పోటీలు నిర్వహిస్తారని

మిగతా 2

## మోదీ విశాఖ పర్యటనకు భారీ ఏర్పాట్లు
### నభూతో నభవిష్యత్ అన్నట్లుగా !



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** నరేంద్ర మోడీ న్యూ ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి ఈ నెల 8న సాయంత్రం నాలుగు పదిహేను నిముషాలకు విశాఖలోని నేవీలోని ఐఎన్ఎస్ డేగా ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. దేశానికి ప్రధాని నరేంద్ర మోడీ. విశేష ప్రజాకర్షణ కలిగిన విఖ్యాత నాయకుడు విశాఖ వస్తున్నారు అంటే ఆ హడావుడే వేరే రేంజిలో ఉండాల్సిందే. పైగా హ్యాట్రిక్ ప్రధానిగా మోడీ వస్తూండడం అదనపు

మిగతా 2

## ప్రశాంత్ కిశోర్‌కి బిగ్ షాక్ !
### జైలుకు తరలించనున్న పోలీసులు!



బీహార్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (బీ.పీ.ఎస్.సీ) వ్యవహారంలో జన్ సురాజ్ పార్టీ (జే.ఎస్.పీ) వ్యవస్థాపకుడు, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసిన పోలీసులు అనంతరం కోర్టులో హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ కు కోర్టు షాకిచ్చింది! ఇందులో భాగంగా... 14 రోజుల రిమాండ్ విధించింది. అవును.. బీ.పీ.ఎస్.సీ. వ్యవహారంపై పాట్నాలోని గాంధీ మైదాన్‌లో

మిగతా 2

## స్వర్ణకుప్పం విజన్ 2029



**ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజక వర్గం కుప్పంలో చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో 'స్వర్ణ కుప్పం' విజన్-2029' డాక్యుమెంట్ ను చంద్రబాబు విడుదల చేయనున్నారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం కానున్నా రు. పీఎం సూర్యఘర్ పథకం పైలెట్ ప్రాజెక్టు కుప్పంలో అమలు చేయనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో చంద్రబాబు కుప్పంకు కొత్త వరాలు ప్రకటించే అవకాశం ఉంది.**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** విజన్ ఆవిష్కరణ కుప్పం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొంటున్నారు. సోమవారం ఉదయం 11.50 గంటలకు ద్రావిడ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారుల స్వాగతం అనంతరం మధ్యాహ్నం 12.00 గంటలకు ద్రావిడ యూనివర్సిటీ ఆడిటోరియం చేరుకుని స్వర్ణ కుప్పం విజన్ 2029ను ఆవిష్కరిస్తారు. 2.25 గంటలకు కుప్పం మండలం నడిమూరు గ్రామం చేరుకుని సోలరైజేషన్‌ను ప్రారంభించి లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు సీగలపల్లి గ్రామం చేరుకుని ప్రకృతి వ్యవసాయ రైతులతో ముచ్చటిస్తారు. పైలెట్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి

మిగతా 2

## వైపీసీ ప్రభుత్వం చేసిన అప్పుల వల్లే 6 గ్యారంటీలు ఆలస్యం
### విద్యామంత్రి నారా లోకేష్



**భీమవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా ఏపీ కేబినెట్ భేటీలో ఈ ఏడాది అమలు చేయాల్సిన పథకాలపై కీలక చర్చ జరిగింది. ఇందులో తల్లికి వందనం, రైతు భరోసా ముందుగా అమలు చేయాలని, ఆ తర్వాతే మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయాలని నిర్ణయించారు. దీంతో ఈ ఏడాది కూడా సూపర్ సిక్స్ హామీలు అమలు కావడం లేదని వైసీపీ విమర్శిస్తోంది. ఈ నేపథ్యంలో ఐటీ, విద్యామంత్రి నారా లోకేష్ ఇవాళ దీనిపై క్లారిటీ ఇచ్చేశారు. పశ్చిమగోదావరి జిల్లా ఉండి పర్యటనకు వెళ్లిన ఐటీ, విద్యామంత్రి నారా లోకేష్ సూపర్ సిక్స్ హామీల అమలులో ఆలస్యంపై స్పందించారు. గత వైపీసీ ప్రభుత్వం చేసిన అప్పుల

మిగతా 2

## 40 శాతం వాటా మాదే !
### పట్టు బిగిద్దాం.. గేర్ మార్చిన పవన్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్టీ బలోపేతం కోసం జనసేన కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. పార్టీ ప్లీనరీ వేదికగా భవిష్యత్ ప్రణాళికలు ప్రకటించనుంది. ఇదే సమయంలో క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతం కోసం కొత్త నిర్ణయాలకు సిద్ధం అవుతోంది. ఇక.. నామినేటెడ్ పదవుల్లోనూ 30-40 శాతం దక్కేలా పార్టీ నాయకత్వం ఒత్తిడి తెస్తోంది. కూటమిలో భాగస్వామిగా ఉంటూనే సొంతంగా ఎదిగేలా స్కెచ్ సిద్ధం చేస్తోంది. ఇదే సరైన సమయం జనసేన బలోపేతం పైన పవన్ ఫోకస్ చేసారు. కూటమిలో భాగస్వామిగా ఉంటూనే పార్టీ మరింతగా ఎదిగేలా ప్లాన్స్

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 49మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియజేశారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎంజేవి భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెంచిన కరెంట్ ఛార్జీలు తగ్గించాలి



### సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి
### నిత్యావసర వస్తువులు ధరలను తగ్గించాలి
### బ్లాక్ మార్కెట్‌ని అధుపు చెయ్యాలి
### మహిళకు 1500 పథకం అమలు చెయ్యాలి
### జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసిన సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద (సిపిఐ ఎంఎల్)న్యూడెమోక్రసీ అధ్వర్యం లో ధర్నా చేసి మెమోరాండమ్ ఆర్.డి.ఓకి

మిగతా 2

## విద్యుత్ వినియోగ దారులే విద్యుత్ ఉత్పత్తి దారులుగా మారే అవకాశం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం జనవరి 6: ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా గృహ వినియో గదారుడే విద్యు దుత్పత్తి దారుడి గా మారే అవ కాశం కలుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి తెలిపారు అధిక ప్రయోజనాలు కలిగిన సూర్య ఘర్ యోజనను సద్వి ని యోగం చేసుకుని ప్రజలు ఆన్లైన్ లో దర ఖాస్తు చేసుకుని తమకు నచ్చిన వెండర్ల ద్వారా సోలార్ గ్రూప్ టాప్ సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవాల న్నారు. ఈపీడీసీఎల్ పరిధిలో

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి

విస్తృత ప్రచారం,పీఎం సూర్య ఘర్ యోజన పై అవగాహన సోలార్ వినియోగం పెంచడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న విద్యుత్తు తయారీలో 30% బొగ్గు ఆధారితంగా తయా రవుతుందని తద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించాలని సంకల్పంతో ప్రధాని సూర్య ఘర్ యోజన పథకానికి శ్రీకారం చుట్టా రన్నారు ప్రభుత్వ కార్యా లయాలలో కూడా వీటిని ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం చెల్లించే విద్యుత్ బిల్లుల చార్జీల ను బ్యాంకు రుణం నెలవారీ చార్జీలుగా చెల్లించుకోవచ్చునని మూడు కె.వి ప్యానెల్ ఏర్పాటు ద్వారా మొత్తం ఖర్చు రూ 2 20,000, రూ 20 వేలు లబ్ధిదారుని వాటాగా చెల్లించాలని మిగిలిన రెండు లక్షలు బ్యాంకు రుణంగా అంది స్తుందని, మీటర్ బిగించిన తరువాత కేంద్రం రూ 78, వేలు రాయితీగా అంది స్తుందని మిగిలిన రూ 1,22,000 ఐదు సంవత్సరాల కాలంలో బ్యాంకు

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## విశ్వ మానవత!

విజ్ఞానం వికసించి— కట్టుబాట్లను, అడ్డుగోడలను, కుల మతాల సంకెళ్లను బద్దలు కొట్టాల్సిన చోట, కులవివక్ష కాలకూట విషంలా, కరుడుకట్టిన ఉన్మాదంలా మరుగుతోంది. కుల వ్యవస్థ హిందూ సమాజంలో వేళ్లూనుకుని వున్న పెద్ద రుగ్మత. విజ్ఞానం పెరిగేకొద్దీ అజ్ఞానం, అసమానతలు, వివక్షతలు దూరం కావాలి. అనాగరిక భావజాలాన్ని దూరం చేయాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతికతతో పోటీ పడుతున్న కాలంలోనూ కుల వివక్ష వెంటాడుతోంది. ఇవి మనిషి శక్తియుక్తుల్ని, ఆత్మవిశ్వాసాన్ని నాశనంచేసే మారణాయుధాలు. అణగారిన కులాల ఉన్నతికి అతి పెద్ద అడ్డుగోడలు. 'నిమ్న జాతుల కన్నీటి నీరదములు/ పిడుగులై దేశమును కాల్చివేయున'ంటూ చాతుర్వర్ణ వ్యవస్థపై నిప్పులు చెరిగాడు జాషువా. దేశంలో కులగజ్జి నరనరానా జీర్ణించుకుపోయి వుంది. పేదరికం వెంటాడుతున్నా— అరిసే ఆకల్ని, ఎగసే డొక్కల్ని తొక్కిపెట్టి, రేయింబవళ్లు కష్టపడి ఉన్నత విద్యా సంస్థల్లో సీటు సంపాదించే వరకూ ఎదిగినా.. పేరెన్నికగన్న ఉన్నత విశ్వవిద్యాలయాలు, ముంబాయి ఐఐటీ వంటి విద్యాసంస్థల్లోనూ కులం పేరుతో దూషణలు, అవమానాలు, వేధింపులు తప్పడంలేదు. చదువులో చూపే ఆత్మవిశ్వాసం, వివక్షను ఎదుర్కోవడంలో చూపలేక ఆత్మహత్యలకు పాల్పడే విషాద సంఘటనలు అనేకం. ఈ కులవివక్ష విద్యార్థులకే కాదు—ప్రొఫెసర్ల స్థాయిలోనూ తప్పడంలేదు.

'సత్యాలను వాస్తవాల నుంచి గ్రహించాలి' అంటారు మావో సేటుంగ్. కులం కేన్సర్‌లా పట్టణాల్లోని విద్యాధికుల్లోకీ పాకింది. ఈ కులం కేన్సర్ భారతీయులు, ముఖ్యంగా తెలుగువారు అడుగుపెట్టిన ప్రతిచోటా వ్యాపించింది. ఈ జాడ్యం కులాల పేరుతో హాస్టళ్ల నుంచి కులసంఘాలు, మ్యాట్రిమోనియల్స్ నిర్వాహణ వరకూ వెళ్లింది. అభివృద్ధి చెందుతున్న ఆధునిక భారతదేశం ఎటువైపు పయనిస్తోంది? ఆముక్తమాల్యదలోని మాల దాసరి బతికిన మధ్యయుగాల్లోకా? శూద్ర శంభూకుని నరికివేసిన త్రేతాయుగం వైపా? ఏకలవ్యుని బొటన వేలును ఖండించుకునేలా చేసిన ద్వాపర యుగం వైపా? నిజాలు చెప్పిన లోకాయతుల గ్రంథాలను బూడిద కుప్పలుగా చేసిన రోజుల్లోకా? ఎటు పయనిస్తున్నాం? అన్నదే ప్రశ్న. మానవ వికాసం పరిఢవిల్లాల్సిన స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లోనూ కులాల కుంపటి నిత్య అగ్నిహోత్రంలా రాజుకుంటూనే వుంది. తాజాగా— దేశంలోని ఉన్నత విద్యా సంస్థల్లో కుల వివక్షను అంతమొందించేందుకు తీసుకున్న చర్యల గురించి, దేశంలోని అన్ని యూనివర్సిటీల నుంచి సమాచారాన్ని సేకరించి సమర్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి)ని సుప్రీంకోర్టు ఆదేశించింది. కుల వివక్ష కారణంగా ఆత్మహత్య చేసుకున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి రోహిత్ వేముల కేసు విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. గతంలో జైళ్లలో ఖైదీలకు పనులు కేటాయించడంలోనూ కులవివక్ష చూపడం సరికాదని, రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం స్పష్టం చేసింది. సాంఘిక సమానత అన్న భావం మత రాజకీయాలకు పూర్తి వ్యతిరేకం. సామాజిక అసమానతలు సహజమైనవని ప్రజలను నమ్మించేందుకు మతోన్మాదులు అనేక రూపాల్లో ప్రయత్నిస్తున్నారు. వివక్ష అనేది నయం చేయవలసిన వ్యాధి. విద్య, అవగాహన మాత్రమే దానికి విరుగుడు. పోగొట్టుకున్న హక్కులను పోరాడి నిలబెట్టుకోవాలి. కుల మత మూఢ విశ్వాసాలతో కరుడుగట్టిన మానవ మెదళ్లలో అభ్యుదయకర ఆలోచనల విత్తనాలు మొలిపించాలి. 'రక్తధారలే ఉదయతారలై/ వికసించులే ఆత్మగౌరవం' అంటారు ఓ దళిత కవి. కుల నిర్మూలన జరగనిదే, కులతత్వం నాశనం గాదు. కులతత్వం నాశనం గానిదే, భారతజాతిలో ఐకమత్యం రాదు. అంటరానితనం మంట గలవనిదే, ఒక జాతిగా మనలేము. 'అంధ కుల మత విశ్వాసాలకు సమాధి/ మానవ



మేధ వికాసానికి పునాది' అంటాడో కవి. కుల మత ధర్మాల పేరిట సృష్టించిన బొమ్మజెముళ్లు, మనువాదులు కట్టిన మట్టి గోడల సరిహద్దులు విధ్వంసం కావాలి. ఆ శిథిలాల నుంచి సరికొత్త నాగరికత, మానవీయత, సమానత ఉద్భవించాలి. అప్పుడే విశ్వమానవ సమానత వర్ధిల్లుతుంది.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## మోదీ విశాఖ పర్యటనకు భారీ ఏర్పాట్లు

ఆకర్షణ. మోడీ విశాఖ వచ్చి కూడా రెండున్నరేళ్ళు దాటుతోంది. అప్పట్లో జగన్ సీఎం గా ఉన్నపుడు 2022 నవంబర్ లో మోడీ విశాఖకు ప్రధానిగా వచ్చారు. ఇపుడు ఏపీలోని ప్రభుత్వంలో బీజేపీ భాగస్వామిగా ఉంది. దాంతో ఈసారి మోడీ వస్తున్నారు అంటే కూటమి ప్రభుత్వం నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా ఏర్పాట్లు చేస్తోంది. విశాఖలో మోడీ ఉండేది కేవలం మూడు గంటలు మాత్రమే. అయితే మోడీ పర్యటన కోసం ఏకంగా ఏడు వేల మంది పోలీసులు పనిచేస్తున్నారు. ఏపీలోని మంత్రులు అంతా విశాఖలో విడిది చేశారు. డీజీపీ ద్వారకా తిరుమలరావు విశాఖకు వచ్చి మరీ అన్నీ పర్యవేక్షిస్తున్నారు. నరేంద్ర మోడీ న్యూ ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి ఈ నెల 8న సాయంత్రం నాలుగు పదిహేను నిముషాలకు విశాఖలోని నేవీలోని ఐఎన్ఎస్ డేగా ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి ఆయన విశాఖ సిరిపురానికి వచ్చేసరికి 4.45 సమయం పడుతుంది. అక్కడ నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి మోడీ భారీ రోడ్ షోగా చేరుకుంటారు. ఈ రోడ్ షో ముప్పావు గంట పాటు సాగుతుంది అని అంటున్నారు. ఈ రోడ్ షోలో మోడీ ఓపెన్ టాప్ వాహనం ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగుతారు. మోడీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఓపెన్ టాప్ వాహనంలో పక్కన ఉండి రోడ్ షోలో కనిపిస్తారు. వేలాది మంది రోడ్ షోలో పాల్గొనేలా కూటమి నేతలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. మోడీ ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఉండేది గంట పాటు అని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆయన ఉమ్మడి విశాఖ జిల్లాలో మొత్తం 90 వేల కోట్ల రూపాయలు విలువ చేసే పలు అభివృద్ధి కార్యక్రమలను వర్చువల్ గా సభా వేదిక నుంచి ప్రారంభిస్తారు. అనంతరం సభా వేదిక మీద ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగాలు చేస్తారు. చివరిగా నరేంద్ర మోడీ ఇరవై అయిదు నిముషాల నుంచి అరగంట పాటు మాట్లాడుదారు. ఆరున్నరకు సభ మొత్తం ముగుస్తుంది. మోడీ రాత్రి ఏడు గంటలకు ఐఎన్ఎస్ డేగా ఎయిర్ పోర్టుకు చేరుకుని అటు నుంచి నేరుగా ఢిల్లీకి ప్రత్యేక విమానంలో వెళ్తారు %ూశ్రీంశీ =ఘుం% – బడే భాయ్ ఇదిగో తెలంగాణ లిస్టు.. మోదీ ఎదుట కోరికల చిట్టా విప్పిన రేవంత్ రెడ్డి ఇదిలా ఉంటే మోడీ సభకు రెండు లక్షల మంది జనాలను తీసుకుని రావాలని కూటమి నేతలు పట్టుదలగా ఉంది. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు యాభై వేల మంది దాకా అదే ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్ సభకు హాజరు అయ్యారు. దానిని మించేలా చరిత్రలో నిలిచిపోయేలా మోడీ సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని కూటమి పెద్దలు నిర్ణయించారు. మోడీ ప్రధానిగా తొలిసారి వస్తున్న వేళ ఆయనను పూర్తి స్థాయిలో ఆకట్టుకోవాలని చూస్తున్నారు. మోడీ సభని అంతా మాట్లాడుకునేలా హైలెట్ చేయాలని చూస్తున్నారు. అయితే నరేంద్ర మోడీ ఈ సభలో ఏమి చెబుతారు అన్నదే అందరికీ ఆసక్తిగా ఉంది. ఆయన విశాఖ ఉక్కు పరిశ్రమ మీద ప్రైవేటీకరణ ఉండదు అని స్పష్టమైన హామీ ఇస్తే మాత్రం సూపర్ డూపర్ హిట్ గా సభ అయింది అని అంతా అనుకుంటారు. అదే సమయంలో మోడీ విశాఖతో పాటు ఏపీకి కూడా వరాలు ఇస్తే ఆయన సభను విజయవంతం చేసిన ఫలితం దక్కుతుంది అని అంటున్నారు. మరి మోడీ సభలో ఏమి మాట్లాడుతారు, ఏపీకి ఏ విధంగా తనదైన సాయం చేస్తారు అన్నదే అంతటా చర్చ అయితే సాగుతోంది.

## ప్రశాంత్ కిశోర్‌కి బిగ్ షాక్ !

గత నాలుగు రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ప్రశాంత్ కిశోర్ ను పోలీసులు సోమవారం తెల్లవారుజామున అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం ఆస్పత్రికి తరలించారు! చట్ట విరుద్ధంగా నిరసన చేపట్టినందుకు ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో... గాంధీ మైదాన్ లోని నిరసనగా గుమిగూడిన అభ్యర్థులను పోలీసులు అక్కడ నుంచి ఖాళీ చేయించారు. అనంతరం.. ప్రశాంత్ కిశోర్ ను కోర్టులో హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో పాట్నా సివిల్ కోర్టు.. ప్రశాంత్ కిశోర్ కు 14 రోజుల రిమాండ్ విధించింది. ఎయిమ్స్ లో వైద్య పరీక్ష అనంతరం పీకేని జైలుకు తరలించనున్నారు పోలీసులు. కాగా... బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమ్స్ ఎగ్జామ్ లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఆ పరీక్షలను రద్దు చేయాలని ప్రశాంత్ కిశోర్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే జనవరి 2న గాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.

## తీవ్ర ఉత్కంఠ!

ద్వారా అందిస్తున్న సేవలకు నెలకు రూ.300 కోట్ల వరకూ బిల్లులు అవుతున్నాయి.. అయితే.. రూ.3,000 కోట్ల వరకూ బకాయిలు ఉన్నాయని అన్నారు. గత ఏడాది ఆగస్టులో ఈ బకాయిలపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని.. దీంతో సెప్టెంబర్ లో చెల్లిస్తామని హామీ ఇచ్చారని.. కానీ, ఇప్పటివరకూ దీనిపై ఎలాంటి ప్రకటనా చేయలేదని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఉచిత వైద్య సేవలు అందజేయలేమని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో.. మందులు, వైద్య పరికరాల సరఫరాను వ్యాపారులు నిలిపివేశారని తెలిపారు. దీనికి తోడు ఓవర్ డ్రాఫ్ట్ కావడంతో బ్యాంకులు సైతం సహకరించడం లేదని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలోనే జనవరి 6 నుంచి ఈ వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చామని విజయ్ కుమార్ వెల్లడించారు. దీంతో.. ట్రస్ట్ సీఈవో ఫోన్ చేసి బకాయిలు క్లియర్ చేస్తామని చెప్పారని.. మంగళవారం చర్చలకు ఆహ్వానించారని తెలిపారు. మోదీ ఎదుట కోరికల చిట్టా విప్పిన రేవంత్ రెడ్డి అయితే... ప్రభుత్వంపై గౌరవంతో సోమవారం ఉదయం నుంచి ఓపీ, ఈ.హెచ్.ఎస్. సేవలు మాత్రమే నిలిపివేసినట్లు ప్రకటించారు. ఈ తరుణంలో మంగళవారం నాడు ప్రభుత్వంతో చర్చలు సఫలం కానిపక్షంలో ఈ నెల 26 నుంచి ఎమర్జెన్సీ సేవలు కూడా నిలిపివేస్తామని హెచ్చరించారు! మరి.. రేపు (7 జనవరి) స్పెషల్ సీఎస్ తో అసోసియేషన్ భేటీ కానున్న నేపథ్యంలో.. ఈ భేటీపై తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో... ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడం అనేది ప్రభుత్వానికి ఇబ్బందే అనే మాటలు వినిపిస్తున్నాయి.

## కోనసీమ క్రీడోత్సవం

7, 8 ,9 తరగతుల విద్యార్థులకు అథ్లెటిక్స్ తో పాటు బ్యాట్మెంటన్, క్రికెట్, కబడ్డీ, ఖో ఖో ,వాలీబాల్ పోటీలు జరుపుతారన్నారు. మండల స్థాయి పోటీలను జిల్లాలోని 22 మండల కేంద్రాలలోని ఆట స్థలాలలో నిర్వహిస్తారన్నారు. 4,5,6 తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో మాత్రమే పోటీలు నిర్వహించి బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన 7 8 9 తరగతి తరగతుల విద్యార్థులకు జనవరి 22, 23 ,24 తేదీలలో అమలాపురంలోని బాలయోగి స్టేడియంలో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామన్నారు. మండల స్థాయిలో క్రీడా ప్రాంగణాలను ఆటలకు అనువుగా తీర్చిదిద్దేందుకు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించి ఆట స్థలాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 22 మండలాలలో పోటీలు నిర్వహించేందుకు సంబంధిత మండలాలలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తాసిల్దారులు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల క్రీడల ఫెడరేషన్ కార్యదర్శులు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నారన్నారు. క్రీడలను నిర్వహించే ప్రదేశాలలో సంబంధిత మండలాల వైద్యాధికారులు వైద్య శిబిరాలు నిర్వహించాలని, పోలీసులు రక్షణ కల్పించాలని ఆదేశించామన్నారు. పాఠశాల యాజమాన్యాల సహకారంతో జిల్లా వైద్య శాఖ అధికారి మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేస్తారన్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా మైదానాలను సిద్ధం చేయడంతో పాటు క్రీడలకు అవసరమయ్యే క్రీడా పరికరాల ప్రతిపాదనలను సిద్ధం చేసిందని..క్రీడ పోటీలకు అవసరమైన క్రీడా పరికరాలను జిల్లా యంత్రాంగం ఇప్పటికే సంబంధిత మండలాలకు అందించిందని కలెక్టర్ పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు ,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఆటల పోటీలను నిర్వహించే ప్రాంతాలను సందర్శించి క్రీడ ఉత్సవాలను విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఈ క్రీడాలో నిర్వహించేందుకు ఒక కోఆర్డినేటర్ను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తితో మెలిగి ఆట లు పోటీలలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## స్వర్ణకుప్పం విజన్ 2029

చంద్రబాబు సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పంను పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రతి ఇంటికీ సౌర పలకాలు అమర్చాలని నిర్ణయించారు. పీఎం సూర్యఘర్ పథకం కింద కుప్పంలోని ప్రజలకు వంద శాతం రాయితీతో ప్రతి ఇంటికీ సౌర విద్యుత్తును అందించే పథకాన్ని ప్రారంభించనున్నారు. తాజాగా కుప్పం మండలం నడిమూరులో ఇళ్లపై సౌర పలకలు అమర్చడంతో వాటి వెలుగులు గ్రామంలో ప్రసరిస్తున్నాయి. నియోజకవర్గంలో ఉన్న అన్ని ఇళ్లకూ సౌర పరికరాలు అమర్చాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రకృతి వ్యవసాయం విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తారు. షెడ్యూల్ ఇలా మంగళవారం ఉదయం 10. గంటలకు సీఎం చంద్రబాబు కుప్పం ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి బయలుదేరి కుప్పం తెలుగుదేశం పార్టీ ఆఫీస్ చేరుకుంటారు. స్థానికుల నుంచి వినతులు స్వీకరణ కార్యక్రమం చేపడతారు. మధ్యాహ్నం12.20 గంటలకు కంగుంది గ్రామం చేరుకుని కీర్తిశేషులు శ్యామన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 1.20 గంటలకు కుప్పంలో ని ఎన్‌టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు వెళతారు. తర్వాత మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. ద్రవిడ యూనివర్సిటీలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి రాత్రికి అక్కడే బస చేస్తారు. 8వ తేదీ (బుధవారం) ఉదయం 8 గంటలకు కుప్పం నుంచి బయలుదేరి విశాఖకు వెళతారు.

జీవితం ఎవరికీ జాక్ పాట్ కాదు : చంద్రబాబు

జీవితంలో ఎప్పుడో ఒకసారి అవకాశం వస్తుంది. దాన్ని సద్వినియోగం చేసుకోవాలి. లేదంటే వైకుంఠపాళి తరహాలో కిందకి జారిపోతాం. రాజకీయం, వ్యాపారంతో సహా అన్ని రంగాలకూ ఇది వర్తిస్తుంది. జీవితం ఎవరికీ జాక్ పాట్ కాదు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్న సీఎం స్వర్ణ కుప్పం విజన్ డాక్యుమెంటును ఆవిష్కరించారు. ముఖ్యమంత్రిగా నాలుగో సారి గెలిచేందుకు తానెంతో కష్టపడ్డానని చంద్రబాబు తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రం పూర్తిగా వెనకబడిపోయిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. 2014–19 మధ్య రాష్ట్రాన్ని తాను అభివృద్ధి పథాన నడిపిస్తే, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి 4% తగ్గిపోయిందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ నిర్వాకం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని వివరించారు. ఈ సమయంలో కష్టపడి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. హైదరాబాదులో తాను చేసిన అభివృద్ధి పనులే ఇప్పుడు ఫలాలు ఇస్తున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర 2047 సాధనకు పనిచేస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా కుప్పం నియోజకవర్గం కోసం ప్రత్యేక విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించామని తెలిపారు. రాబోయే రోజుల్లో కుప్పంను ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక తయారుచేశాం, ఏటా ఎలాంటి పనులు చేయాలనే విషయం ప్రణాళికాబద్ధంగా నడుచుకుంటామని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఓ డాక్యుమెంట్ తయారు చేయాలని సూచించినట్లు తెలిపారు. 2027 నాటికి ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశం ప్రపంచంలోనే తొలి రెండు స్థానాల్లో ఉంటుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు.

## 6 గ్యారంటీలు ఆలస్యం

వల్లే 6 గ్యారంటీలు ఆలస్యం అవుతున్నాయని లోకేష్ తేల్చిచెప్పేశారు. గత ప్రభుత్వ బకాయిలను తాము చెల్లిస్తున్నామన్నారు. ప్రతి నెల రూ.4 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ప్రభుత్వం నడుస్తోందన్నారు. 6 గ్యారంటీల్లో రెండు అమలు చేశామని, మరో రెండు గ్యారంటీలకు డేట్స్ ఇచ్చామన్నారు.6 గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని లోకేష్ తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఇవాళ పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఉండి, కాళ్ళ, భీమవరం ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఉండి హైస్కూల్ అభివృద్ధి పనుల్ని లోకేష్ ప్రారంభించారు. అలాగే కాళ్ల మండలం పెద ఆమిరం జువ్వలపాలెం రోడ్ లో రతన్ టాటా కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. పెద ఆమిరం–ఉండి లింక్ రోడ్డు వైన్డింగ్ పనులకు లోకేష్ శంకుస్థాపన చేస్తారు. తతర్వాత భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుంది. తర్వాత ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల సంక్రాంతి సంబరాల్లో లోకేష్ పాల్గొంటారు.

## 40 శాతం వాటా మాదే !

సిద్ధం అవుతున్నాయి. సొంతంగా బలం పెంచుకోవటం కోసం కొత్త ప్రణాళికలతో ముందుకు వస్తున్నారు. ఇందుకు పార్టీ ప్లీనరీ వేదిక కానుంది. మూడు రోజుల పాటు పిఠాపురం వేదికగా జరిగే పార్టీ ప్లీనరీలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. పార్టీ సభ్యత్వం, కమిటీల నియామకం తో పాటుగా భవిష్యత్ ప్రణాళికలు.. లక్ష్యాలను పవన్ ఆవిష్కరించనున్నారు. తాజా ఎన్నికల ద్వారా రాజకీయంగా దక్కిన పట్టు మరింత పెంచుకునేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. సొంతంగా ఎదిగాల్సిందే ఇదే సమయంలో ప్రస్తుతం ప్రకటిస్తున్న నామినేటెడ్ పదవుల్లో 30 నుంచి 40 శాతం వరకు పార్టీకి దక్కేలా ఒత్తిడి తేవాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. పార్టీ అగ్రనేతలు ఈ మేరకు జిల్లాల నాయకులకు సూచనలు చేసారు. ప్రతి నియోజకవర్గంలో ఐదుగురు జనసేన కీలక నేతలు స్థానిక ఎమ్మెల్యేల వద్దకు వెళ్లాలని.. నామినేటెడ్ పోస్టుల్లో పార్టీకి గౌరవప్రదమైన స్థానాలు కేటాయించా లని కోరాలని సూచించారు. ఏదైనా నియోజకవర్గంలో ఎమ్మెల్యే నుంచి స్పందన సరిగ్గా లేకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల పాటు రాష్ట్రాభివృద్ధి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టామని.. ఇప్పుడు పార్టీ బలోపేతానికి అందరం కలిసి పని చేయాలని నిర్దేశించారు. కేడర్ కు దిశా నిర్దేశం సార్వత్రిక ఎన్నికలకు కేడర్ ఏ విధంగా పని చేసిందో.. పంచాయితీ ఎన్నికల కోసం అదే స్ఫూర్తి తో పని చేయాలని సూచించింది. కొన్ని నియోజకవర్గాల్లో జనసేన నాయకులకు, కేడర్‌కు గుర్తింపు ఇవ్వడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. గోదావరి, రాయలసీమ జిల్లాల నాయకులు ఈ విషయాన్ని ప్రస్తావించారు. ముందుగా కమిటీలు ఏర్పాటు చేసుకుని, తాము చెప్పిన విధంగా ఎమ్మెల్యేల వద్దకు వెళ్లాలని సూచించారు. అయినా, అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే నాయకత్వం దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. దీని ద్వారా పార్టీ ప్లీనరీ నాటికే ఒక స్పష్టమైన ప్రణాళిక ఖరారు చేసి.. పిఠాపురం నుంచి కొత్త రోడ్ మ్యాప్ ప్రకటించేలా కసరత్తు కొనసాగుతోంది.

## పెంచిన కరెంట్ ఛార్జీలు తగ్గించాలి

ఇవ్వడం జరిగింది. ముందుగా న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు వాయిస్, కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు 7 నెలలు పూర్తయింది . ఎన్నికల ముందు అనేక హామీలు వర్షం కురిపించి ప్రజలకు నిరాశ మిగిల్చారు అని జగన్ ప్రభుత్వం లో విద్యుత్ ఛార్జీలు 8 సర్లు పెంచినప్పుడు అప్పట్లో చంద్రబాబు బాదుడే బాదుడు అని వ్య%శీ%గ్యమగా వ్యాఖ్యనాలు చేసి ప్రస్తుతం విద్యతు బారాలతో ప్రజల నడ్డి విరుసన్నారు .పెద ప్రజలకు సంపద సృష్టించి అందిస్తాం అని ఎన్నికల మెనుఫెస్టోలో పూర్ అండ్ రిచ్ పథకం అని చెప్పిప్రజలను నమ్మించి వెన్నుపోటు పొడుస్తున్నారని నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశానంటున్నాతునాయని, అర్హులందరికీ పెన్సన్లు ఇవ్వాలని , సూపర్ సిక్స్ పథకాలు అమలు చెయ్యాలని , ఔట్‌సోర్సింగ్ మునిసిపల్ (288 ) కార్మికులందరిని పెర్మినెంట్ చెయ్యాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో న్యూడెమోక్రసీ రాజమండ్రి నగర కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు వి.బీమశంకర్ ఐఎఫ్టియు నాయకుడు రాజారెడ్డి ,పీడీఎస్ యూ నేత భానుప్రసాద్ , దినేష్ ,దర్నేష్ ,ఈశ్వరమ్మ , చిన్నమాలు తత్తబ్బాయి ఇతరులు పాల్గొన్నారు .

## విద్యుత్ ఉత్పత్తి దారులుగా మారే అవకాశం

రుణం పూర్తిగా తీరుతుందని స్పష్టం చేశారు. సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వ విద్యుత్ సంస్థలు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని ఇప్పటికే ఆయా డిస్కంల పరిధిలో సోలార్ ప్రొడక్ట్స్ పై అవగాహన పెంచడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారన్నారు.. ము ఖ్యంగా పీఎం సూర్య ఘర్, పథకం వినియో గదారుల దరిచేర్చేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను సైతం నిర్వహి స్తున్నారన్నారు.ఈ పథ కాలతో కలిగే బహుళ ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించి సోలార్ విద్యుత్ వైపు వారితో అడుగులు వేయించాలన్నారు. సోలార్ వల్ల విద్యుత్ బిల్లులు తగ్గించుకో వడంతోపాటు మిగిలిన విద్యుత్ను గ్రిడ్డుకు విక్రయించి లాభాలు కూడా పొందవచ్చని సూచిస్తున్నారు. ఈ స్కీమ్స్ పొందేందుకు గల నియమాలతో పాటు బ్యాంకు రుణాలు, సబ్సిడీ తదితర పూర్తి సమాచారాన్ని ఎప్పటి కప్పుడు ప్రజలకు చేరవేస్తూ సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు

పీఎం సూర్య ఘర్ ద్వారా సాధారణ వినియోగదారులకు, పథకం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరు తుందన్నారు. ఈ పథకాలను పొందేందుకు బ్యాంకులు రాయితీలు ప్రకటిస్తుండడంతో విని యోగదారులు సోలార్ వైపు అడుగులు వేయాలన్నారు. పట్టణాలు గ్రామాల్లో సౌర ప్రాజెక్టులు ఏర్పాటుచేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు సౌరశక్తి వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు ప్రస్ఫుటంగావివరించాలన్నారు. వినియోగదా రులు ఈ ఉత్పత్తులపై వారికున్న సందేహాలను నివృత్తి చేయాలని విద్యుత్ సదుపాయం అంతంత మాత్రమే ఉన్న గ్రామాలను గుర్తించి తొలుత అక్కడ సౌర విద్యుత్ వెలుగులు ప్రసరింప జేసే దిశగా ప్రణాళికలు రూపొం దించారు. ఈ కార్యక్ర మంలో ట్రాన్స్కో ఎస్సీ ఎస్ రాజబాబు జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ, డి.రామ్ కుమార్ ఆధ్వర్యంలో సీతానగరం మండలానికి చెందిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలింపు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం ముని కూడలి గ్రామానికి చెందిన కప్ప జయసూర్య,మురల అనిల్ దేవ,రాచపల్లి నారాయణమూర్తి, మార్పు ప్రేమ్ కుమార్, కర్ర చందు,పైన తెలపబడిన వ్యక్తులపై సీతానగరం పోలీస్ స్టేషన్ నందు నమోదు కాబడిన Cr.no. 1/2025 U/s 74,118(1) ,109,189(2),189(4) r/w 190 BNS ACT(307,354,324,143,144 r/w 149 IPC) కేసులో ఈరోజు అనగా ది 06.01.2025 వ తేదీన ఉదయం సీతానగరం ఎస్ ఐ, డిరామ్ కుమార్ అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం ముద్దాయిలను రాజమహేంద్రవరం కి తరలించడం జరిగింది. ముద్దాయిలు అరెస్టు సందర్భంగా కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన వై.సత్య కిషోర్ ముద్దాయిలకి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. మరియు ఇటువంటి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరియు మండలంలో ముఖ్యంగా యువత ఎటువంటి గొడవలు పడకుండా చట్ట పరిధిలో వ్యవహరిస్తూ పోలీసు వారికి సహకరించవలసిందిగా కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.సత్య కిషోర్ సీతానగరం ఎస్ ఐ, డి. రామ్ కుమార్ యువతను హెచ్చరించడం జరిగింది.

## సీతానగరం మండలంలో పలువురిని పరామర్శించిన పెందుర్తి అభిరామ్





**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని గ్రామాలలో పలు కుటుంబాలను ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాల నిర్వహణ, వ్యవహారాల పర్యవేక్షణ, (క్యాబినెట్ హోదా) కలిగిన పెందుర్తి వెంకటేష్ తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ పరామర్శించారు. రఘుదేవపురం గ్రామంలో కాండ్రు విశ్వనాథంను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మిర్తిపాడు గ్రామానికి చెందిన టి.డి.పి నాయకులు వాకలపూడి రామకృష్ణ వారి తల్లి మరణించిన విషయం తెలుసుకుని వారిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యాన్ని చెప్పారు.

## 3 రోజుల పాటు

# కోనసీమ క్రీడోత్సవం

**ఆటలతో ఆరోగ్యం పేరిట జిల్లాలో ఆటల పోటీల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్ విశ్వంవాయిస్ న్యూస్ :** 22 మండల కేంద్రాలలో 4,5,6 తరగతుల విద్యార్థులకు ,7,8,9 తరగతుల విద్యార్థులకు వేరువేరు విభాగాలలో ఆటల పోటీల నిర్వహణ అథ్లెటిక్స్ తో పాటు బ్యాడ్మింటన్ క్రికెట్ కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలు జనవరి 22,23,24 వ తేదీల్లో అమలాపురంలో మండల స్థాయిలో గెలుపొందిన విజేతలకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహణ. పిల్లలలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు జిల్లాలో ఈ వినూత్న కార్యక్రమం. మంగళవారం నుంచి జిల్లాలో మూడు రోజులపాటు "కోనసీమ క్రీడోత్సవన్ను ఆటలతో ఆరోగ్యం" పేరిట ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేటితరం పిల్లలు ఆటలు ఆడక నిత్యం సెల్ ఫోన్ తోనే సమయం గడుపుతూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని.. పిల్లలలో క్రమశిక్షణ అలవరిచేందుకు ,ఆరోగ్యం పెంపొందించేందుకు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నతపాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు వేర్వేరు విభాగాలలో జనవరి 7 ,8, 9వ తేదీల్లో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 4,5,6 తరగతులు చదువుతున్న విద్యార్థులకు అథ్లెటిక్స్ లో పోటీలు నిర్వహిస్తారని, 7, 8 ,9 తరగతుల విద్యార్థులకు అథ్లెటిక్స్ తో పాటు బ్యాట్మెంటన్, క్రికెట్, కబడ్డీ, ఖో ఖో ,వాలీబాల్ పోటీలు జరుపుతారన్నారు. మండల స్థాయి పోటీలను జిల్లాలోని 22 మండల కేంద్రాలలోని ఆట స్థలాలలో నిర్వహిస్తారన్నారు. 4,5,6 తరగతుల విద్యార్థులకు మండల స్థాయిలో మాత్రమే పోటీలు నిర్వహించి బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన 7 8 9 తరగతి తరగతుల విద్యార్థులకు జనవరి 22, 23 ,24 తేదీలలో అమలాపురంలోని బాలయోగి స్టేడియంలో జిల్లాస్థాయి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తామన్నారు. మండల స్థాయిలో క్రీడా ప్రాంగణాలను ఆటలకు అనువుగా తీర్చిదిద్దేందుకు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించి ఆట స్థలాలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 22 మండలాలలో పోటీలు నిర్వహించేందుకు సంబంధిత మండలాలలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తాసిల్దారులు, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల క్రీడల ఫెడరేషన్ కార్యదర్శులు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నారన్నారు. క్రీడలను నిర్వహించే ప్రదేశాలలో సంబంధిత మండలాల వైద్యాధికారులు వైద్య శిబిరాలు నిర్వహించాలని, పోలీసులు రక్షణ కల్పించాలని ఆదేశించామన్నారు. పాఠశాల యాజమాన్యాల సహకారంతో జిల్లా వైద్య శాఖ అధికారి మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేస్తారన్నారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా మైదానాలను సిద్ధం చేయడంతో పాటు క్రీడలకు అవసరమయ్యే క్రీడా పరికరాల ప్రతిపాదనలను సిద్ధం చేసిందని..క్రీడ పోటీలకు అవసరమైన క్రీడా పరికరాలను జిల్లా యంత్రాంగం ఇప్పటికే సంబంధిత మండలాలకు అందించిందని కలెక్టర్ పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు ,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఆటల పోటీలను నిర్వహించే ప్రాంతాలను సందర్శించి క్రీడ ఉత్సవాలను విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ఈ క్రీడాలో నిర్వహించేందుకు ఒక కోఆర్డినేటర్ను నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తితో మెలిగి ఆట లు పోటీలలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



## నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ

# సక్రమంగా చేపట్టాలి

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచన**

**నగర పాలక సంస్థ వెహికల్ యార్డు పరిశీలన**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సూచించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఉదయం క్వారీ ఏరియాలోని నగర పాలక సంస్థ వెహికల్ యార్డును టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. నగరంలో చెత్త సేకరణ ఎలా జరుగుతోంది, చెత్త సేకరించేందుకు ఎన్ని వాహనాలు ఉన్నాయి, ఏ సమయాల్లో అవి చెత్తను సేకరిస్తున్నాయి తదితర వివరాలను ఎంహెచ్ఓ వినూత్న తదితర అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో చెత్తను సేకరించే వాహనాలను సదరు కాంట్రాక్టర్ పలు కారణాల వల్ల విజయవాడ తీసుకుని వెళ్లిపోయారని, ప్రస్తుతం ఉన్న వాహనాలతోనే నగరంలో నిత్యం చెత్తను సేకరించడం జరుగుతోందని నగర పాలక సంస్థ ఆరోగ్యం విభాగం అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందిస్తూ పండుగ నేపథ్యంలో సదరు కాంట్రాక్టర్ కావాలనే ఇలా చేస్తున్నట్టు కనిపిస్తోందని, నగర ప్రజల ఆరోగ్యం,శానిటేషన్ విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తి లేదన్నారు. నగరంలోని చెత్తను సేకరించేందుకు 20 వాహనాలను స్టాండ్ బై పెట్టుకోవాలని, ఈ విషయంలో కమిషనర్‌తో మాట్లాడి కావాల్సిన చర్యలు తీసుకుంటామన్నారు. శానిటేషన్ విషయంలో ఇంకా ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## గోలి శ్యామలను అభినందించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు బంగాళాఖాతంలో వారం రోజులపాటు 150 కిలో మీటర్లు ఈది ఘనతను సాధించిన కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన శ్రీమతి గోలి శ్యామలను సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఘనంగా సత్కరించారు. వయసుతో నిమిత్తం లేకుండా విశాఖలో మొదలుపెట్టి ఈదుకుంటూ విజయవంతంగా కాకినాడకు చేరుకోవడం గొప్ప విషయమని ఈ సందర్భంగా ఆమెకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. సముద్రాలను ఈదడం హాబీగా పెట్టుకున్న ఆమె ధైర్య సాహసాలు నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ కొనియాడారు.

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీను ప్రైవేట్ పరం చేయమని

# మోడీ ప్రకటన చెయ్యాలి


**విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయరాదు**

**విశాఖ అభివృద్ధి చెందిందంటే కారణం స్టీల్ ప్లాంట్ వలనే : డా.టి.కే విశ్వేశ్వరరెడ్డి**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** సోమవారం ఉదయం రాజమండ్రి ప్రెస్ క్లబ్లో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 8వ తారీఖున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం వస్తున్నారని ఈ సందర్భంగా నరేంద్ర మోడీ విశాఖపట్టణం వచ్చినప్పుడు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ మీ ప్రైవేట్ పరం చేయమని ప్రకటన చేయాలని, విశాఖపట్నం అభివృద్ధి చెందిందంటే దానికి కారణం స్టీల్ ప్లాంట్ విశాఖపట్నం లో ఉండడంవల్లేనని, స్టీల్ ప్లాంట్ చుట్టుపక్కల చిన్న చిన్న పరిశ్రమలు కూడా వచ్చినవి అని వాటి ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా బాగా పెరిగాయని, అటువంటి స్టీల్ ప్లాంట్ ని ఏదో ఒక రకంగా కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రైవేటుపరం చేయడానికి చూడడం అన్యాయమని, కర్ణాటకలో అయితే కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి కర్ణాటక ఉక్కు పరిశ్రమకు 15 వేల కోట్లు రూపాయలు అందించి దానిని ముందుకు తీసుకెళ్తున్నారని, ఆ విధంగానే ఆంధ్రప్రదేశ్ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కి కూడా నిధులు కేటాయించి దీనికి కూడా కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్లు విడుదల చేసి విశాఖ స్టీల్ ప్లాంట్ ని కాపాడాలని, అలాగే విశాఖ ఉక్కు కర్మాగారానికి జీఎస్టీ ఇతర టాక్స్ లు మూడు నెలల పాటు వేయకుండా ఉంటే పరిశ్రమ పుంజుకుంటుందని, అలాగే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లో విలీనం చేస్తే లాభనష్టాలతో సంబంధం లేకుండా స్టీల్ ప్లాంట్ నడపడానికి వీలు ఉంటుందని, లేకపోతే విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంతంగా ఇనుప గనులు



కేంద్ర ప్రభుత్వం కేటాయించాలని ఆ కేటాయింపు వల్ల స్టీల్ ప్లాంట్ పుంజుకొని బాగా లాభాల బాట లో పనిచేస్తుందని, అలాగే కేంద్ర ప్రభుత్వం రైల్వేలను, ఎయిర్పోర్టులను ప్రైవేటీకరణ చేయడానికి చూస్తుందని అటువంటి ఆలోచనలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఉద్యమాలు చేసి ఎంతోమంది ప్రాణాలు అర్పించి ఈ ఉక్కు ఫ్యాక్టరీని సాధించామని అటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటు పరం చేయకూడదని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో అవమానించిందని దానికి కేంద్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ పత్రిక సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మోత శారద, పిసిసి సభ్యులు అబ్దుల్లా షరీఫ్, డాక్టర్ వడియార్, జాల నటరాజ్, చింతాడ వెంకటేశ్వర రావు, హరిబాబు,ఎస్. కే. మొహిద్దిన్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బిల్డర్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



# కొక్కొరోకో



## సంక్రాంతి పందేనికి వేళయింది

**సంక్రాంతికి కోడికీ భలే లింక్ ఉంది • ఎవరి లెవెల్ వారిది ఎవరి స్థాయి వారిది**

**సంక్రాంతి పండుగకు కౌంట్ డౌన్ స్టార్ట్ • గోదావరి జిల్లాలలో కోడి పందేలు ఒక ప్రత్యేకత**

**గోదావరి జిల్లాలలో హెుటళ్ళు అడ్వన్స్ బుకింగ్ తో హౌస్ ఫుల్**

**సంక్రాంతి వేళ కోడి పందేలు బరులతో పాటు మందూ ముక్కా అన్నీ కూడా ఉండాల్సిందే**

**కోడి కూతతో పల్లెలు లేస్తాయి • గతంలో చూస్తే గడియారాలు కంటే కూడా కోడి కూతకే ఎక్కువ విలువ**

**బిజినెస్ దానిదే అన్నట్లుగా కోట్ల రూపాయలు**

**ఉమ్మడి గోదావరి జిల్లా, విశ్వంవాయిస్ న్యూస్**
**(ప్రత్యేక కథనం)**

కోడి కూతతో పల్లెలు లేస్తాయి. గతంలో చూస్తే గడియారాలు కంటే కూడా కోడి కూతకే ఎక్కువ విలువ. ఎన్ని వాచీలు వచ్చినా ఎంత కాలం నడచినా కూడా ఈ రోజుకీ కోడి కూతకే చాలా పల్లెలు లేవడం జరుగుతోంది. అంతలా గ్రామీణ ప్రాంతాలు కోడితో తొలి పొద్దుకు ముందు నుంచే అనుబంధాన్ని పెనవేసుకుంటూ వస్తున్నాయి. ఇక గ్రామీణ ప్రాంతాలలో అచ్చమైన తెలుగు పండుగ ఆంగ్ల సంవత్సరంలో వచ్చే మొదటి పెద్ద పండుగ అయిన సంక్రాంతికి కోడికీ భలే లింక్ ఉంది. సంక్రాంతి వచ్చిందంటే చాలు కోడి పందేలకు తెర లేస్తుంది. బరులు గీస్తుంది, పురులు విప్పుకున్న పురుషం అంతా కోడి పందేలలో కనిపిస్తుంది. ఏటా మూడు నాలుగు రోజుల పాటు సాగే ఈ కోడి పందేలు పల్లె సీమలకు కొత్త కళను తెస్తాయి. అంతే కాదు తమిళనాడులో జల్లికట్టు మాదిరిగా సంప్రదాయానికి పెద్ద పీట వేస్తూ పల్లె ముచ్చట్లు చెబుతారు.

ఎప్పటి మాదిరిగానే 2025 వచ్చేసింది. ఈసారి కూడా పల్లెలన్నీ కోడి పందేల కోసం సిద్ధమవుతున్నాయి. ఎటు చూసినా ఆ సందోహం కనిపిస్తోంది. సంక్రాంతి పండుగకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. వారం గడిస్తే ఇక ముంగిట్లో పండుగే. దాంతో కోడి పందేలకు అంతా రెడీ అవుతోంది. ఎవరి లెవెల్ వారిది ఎవరి స్థాయి వారిది అన్నట్లుగా గొప్పోళ్ల నుంచి సగటు జనాల వరకూ ఏ బరులు గీస్తున్నారు. కోడి పందేలకు తెర లేపుతున్నారు. సంక్రాంతి పండుగ అంటే కోడి పందేలు అన్నది వెంటనే తోస్తుంది. అది లేక పోతే ఇది లేదు అన్నట్లుగా ఉంటుంది. ఇక గోదావరి జిల్లాలలో కోడి పందేలు ఒక ప్రత్యేకతగా చూడలి, నిజంగా గ్రామీణ వాతావరణం ఈ రోజుకీ అక్కడ పచ్చగా వెచ్చగా ఉంటుంది. అంతే కాదు సంప్రదాయాలు సంస్కృతి కూడా అక్కడ కనిపిస్తుంది. దాంతో ఈసారి కోడి పందేలు కోట్ల రూపాయలతో సాగుతున్నాయని అంటున్నారు. కోడి పందేలు కట్టేవారు ఒక ఎత్తు అయితే చూడడానికి వచ్చేవారు మరో ఎత్తు. కార్ల నుంచి సైకిళ్లూ కాలి నడకన కూడా వచ్చి మరీ ఈ పందేలను చూస్తారు. దాంతో సంక్రాంతి పండుగ తిరునాళ్ళనే తలపిస్తుంది. వేలాదిగా జనాలు కోడి పందేలా బరుల వద్దకు చేరుతారు అంటే అతి పెద్ద వేడుక ఎలాంటితో మరి చెప్పాల్సిన అవసరం అయితే లేదు. ఇక ఆరేడు నెలల బట్టి కూడా సంక్రాంతి కోడిని పందెం కోడిని రెడీ చేస్తారు. దానికి ఎంతో పౌష్టికమైన అహారాన్ని కూడా అందిస్తారు. దానికి మామూలుగా శిష్కణ ఇచ్చి బరులలోకి వదలరు. ఎంతో కసరత్తు చేయిస్తారు. ఒక విధంగా చెప్పాలీ అంటే పందెం కోడి అంటే మల్ల యోధుడికి ఏ మాత్రం తీసిపోదు అని చెప్పాల్సిందే. గెలిచిన కోడి అంటే దానికి వచ్చే ఖ్యాతి అపారంగా ఉంటుంది. దానిని ఒక మహరాజుగా చేసి ఊరిలో ఊరేగింపు చేస్తారు. ఇక దానిని పెంచిన ఆసామికి ఏదో రాజ పదవి దక్కినంట్లే ఫీల్ అవుతాడు. ఈసారి కోడి పందేలకు అంతా సిద్ధం అయిపోతోంది. గోదావరి జిల్లాలలో హెుటళ్ళు అడ్వన్స్ బుకింగ్ తో హౌస్ ఫుల్ అయిపోయాయి. నాలుగు రోజుల పాటు గోదావరి ఏరియాలో విడిది చేయడానికి డబ్బున్న మారాజులు అంతా తరలి వస్తున్నారు. దాంతో ఈ సంక్రాంతి సరికొత్తగా గతంలో లేని విధంగా చేసుకోవడానికి కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక సంక్రాంతి వేళ కోడి పందేలు బరులతో పాటు మందూఒ ముక్కా అన్నీ కూడా ఉండాల్సిందే. దాంతో దేని బిజినెస్ దానిదే అన్నట్లుగా కోట్ల రూపాయలు అలా ఏరులై పారుతాయి. మొత్తానికి చూస్తే గోదావరి సంక్రాంతి ఒక స్పెషల్ గానే చెప్పాలి. గోదావరి చల్లంగా పారుతూ ఇవన్నీ గమనిస్తుంది. పల్లె మేలుకొలుపుని చూస్తుంది. ఒళ్ళు విరుపుని చూస్తుంది. కోడి పందేలలో రోషాని పౌరుషాన్ని చూస్తుంది. అన్నీ చూస్తూ ఇదే మన సంప్రదాయం అని చెబుతుంది. పెద్ద పండుగకు ఎపుడూ గోదావరి తల్లి చల్లని ఆశీస్సులు ఉంటాయని జనాలు కూడా నమ్ముతారు. ఏది ఏమైనా ఈసారి కూడా శభాష్ అనేలా పందెం కోళ్ళు కాళు దువ్వుతున్నాయి. గెలుపు ఓటముల సంగతి పక్కన పెడితే ఇది ఒక ఆనవాయితీగా వస్తోంది. ఇది మట్టి నేర్పిన కల్చర్ గా భావిస్తూ తరాలు మారినా కొనసాగిస్తూ వస్తున్నరు. సో ఈసారి కూడా అంతా పక్కా రెడీ అని అంటున్నారు.







## మండపేట టౌన్ సిఐగా సురేష్

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట టౌన్ సి ఐ గా దారం సురేష్ సోమవారం భాద్యతలు చేపట్టారు.ఎన్నికలల్లో ఇక్కడ సి ఐ గా అఖిల్ జమ విధులు నిర్వహించారు.ఎన్నికల అనంతరం ఆయన వీ అర్ లో వెళ్ళారు. అప్పటి నుండి ఇక్కడ సీఐ నియమించలేదు.రూరల్ సీఐ పీతల దొరరాజు ఇన్‌ఛార్జ్‌గా భాద్యతలు నిర్వహించారు.ఇపుడు సిఐ సురేష్ ఛార్జ్ తీసుకున్నారు. ఈయన గతంలో విజయవాడలో విధులు నిర్వహించారు.ఎన్నికల సమయంలో సామర్లకోటలో పనిచేశారు.శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేస్తానని ఆయన చెప్పారు.ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెడతామని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.



## ఎస్.యానం బీచ్‌లో సంక్రాంతి సంబరాలు

### సందడి చేయనున్న జబర్దస్త్ టీం..

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్ యానం బీచ్ లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు స్వగృహం వద్ద ఆదివారం రాత్రి జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడారు. జనవరి 13, 14, 15 తేదీల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాత్రికేయుల సమావేశంలో ఆముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, నాయకులు పెచ్చెట్టి చంద్రమౌళి, దెందుకూరి సత్తిబాబు రాజు, మల్లుల పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12 నుంచి 14 వరకు సంక్రాంతి ఉత్సవ్ 2 కె 25 సంబరాలు

- విఎస్ఎం కళాశాల వేదికగా మెగా సంబరాలకు శ్రీకారం
- సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించాలి
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** మన సంస్కృతీ సాంప్రదాయాలను భావి తరాలకు అందించి వాటిని సంరక్షించాలనే సంకల్పంతో జనవరి 12 నుంచి 14 వరకూ రామచంద్రపురంలోని విఎస్ఎం కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి ఉత్సవ్ 2 కె 25 పేరుతో మెగా సంబరాలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవ్ 2 కె 25 గోడ పత్రికను ఆవిష్కరించి అనంతరం మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడారు.తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ చాలా ప్రత్యేకమైనదని,ఆ పండుగ ప్రత్యేకత భావితరాలకు తెలియజేయడంతో పాటు, రామచంద్రపురం నియోజకవర్గంలోని ప్రజలంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూటమి మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని మహిళలు,పిల్లల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన రాష్ట్ర మంత్రివర్యులు సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## పండగ వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ డి.సురేష్ బాబు

తీసుకోవాలని రాయవరం ఎస్సై డి.సురే ష్ బాబు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో సోమవారం ఎస్సై మాట్లాడుతూ సెలవుల సమయంలో సంచారం లేని ఇళ్ల వద్ద చోరీలు జరిగే ప్రమాదం ఉందన్నారు.కాబట్టి దూరప్రాంతాలకు వెళ్లే వారు తమ చిరునామా, ఇంటి డోర్ నంబరు,చరవాణి వివరాలను పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. వీలువునంత వరకు కాలనీలు,నివాస గృహాలు,దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఒకే వేల ఎవరైనా ఇంటి పనిమనుషులు ఉంటే ఏదా విధిగా ప్రతి రోజూ పని చేసే సమయంలో చుట్టు పక్కల పరిసరాలను గమనించేలా చూడాల న్నారు.టైమర్లతో కూడిన లైట్లను ఇళ్ల వద్ద అమర్చాలని, ఇంటర్నెట్ అను సంధానంతో హెూమ్ సెక్యూరిటీ సిస్టమ్ ద్వారా చరవాణిలో ఎప్పటికప్పుడు స్థానిక పరిస్థితులను గమనించవచ్చు అని అన్నారు.నివాసం ఉంటున్న పరిసర ప్రాంతాలలో అపరిచిత వ్యక్తుల అనుమానం వస్తే వెంటనే వాళ్ళు కదిలికలపై పోలీ సులకు తక్షణమే సమాచారం హెచ్చరించారు.దూరప్రాంతాలకు వెళ్లే వారు ముందస్తుగా



సమాచారం అందిస్తే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్ హెచ్ ఎంఎస్)ను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తామన్నారు. ప్రజలు అందరూ సంక్రాంతి కుటుంబాలతో కలిసి సంతోషంగా గడపాలని, అలానే ప్రజలకు ఇబ్బంది కలిగించే కార్యక్రమాలు నిర్వహించకూడదని హెచ్చరించారు. మరి ముఖ్యంగా వంటిపై అలంకరణగా పెట్టుకున్న ఆభరణాలు విష్యంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,చైన్ స్నాచ్ ర్లు ఉంటారని ఒక వేల అలాంటి సందర్భాలలో వెంటనే పోలీస్ లకు సమాచారం తెలియజేయాలన్నారు.ఏదన్నా సమస్య ఉంటే 100 డయిల్ చేయాలన్నారు.అలానే ఒకే బండిపై నలుగురు,ముగ్గురు ప్రయాణం చేయకూడదని, ఎందుకు అంటే రోడ్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, యువత కూడా అధిక వేగంగా వాహనాలు నడపరాదు అని ఎస్ఐ సురేష్ బాబు అన్నారు.

## ఉపాధి పథకం ఉద్యోగులతో కలసి క్యాలెండర్ ఆవిష్కరణ

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** 2025 నూతన సంవత్సర సందర్భంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ కు చెందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఉద్యోగులు రాష్ట్ర సంఘం రూపొందించిన నూతన క్యాలెండర్ మరియు డైరీని సోమ వారం స్థానిక జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ ఆవిష్క రించారు. ఈ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్య క్రమం జిల్లా నీటి యాజ మాన్య సంస్థ పథక సంచాలకుల ఆధ్వర్యం లో డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ



పథక సంచాలకులు ఎస్ మధుసూదన్ ఎస్. సి ఎస్టీ ఉద్యోగ సంక్షేమ అసోసియేషన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి వి రాజ మణి సాధారణ కార్యదర్శి ఎన్. శ్రీనివాస రావు కోశాధికారి జి.రవీం ద్రబాబు మరియు రాష్ట్ర సాధారణ కార్యదర్శి ఎం త్రినాధ్ ఏపీవో వి. శ్రీను బాబు సునీత, పల్లయ్య శ్రీనివాసు పాల్గొన్నారు

## క్రిస్మస్ అంటే మంచిగా జీవించడం..

- ఘనంగా యువ చైతన్య యూత్ 32వ క్రిస్మస్ మహెూత్సవం...
- దైవజనులు సైలాస్ పాల్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్రిస్మస్ అంటే మంచిగా జీవించడం అని దైవజను లు సైలాస్ పాల్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరంలో ఆదివారం యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో 32 వ యూత్ ఐక్య క్రిస్మస్ మహెూత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దైవజనులు విశాఖపట్నం నుండి వచ్చిన సైలాస్ పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహెూన్నత సందేశాలన్నారు. ముందుగా యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువ చైతన్య యూత్ స్థాపించి 32 సంవత్సరాలు పూరైన సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రమళ్ల రామక్రిష్ణ, పలివెల నాగేశ్వరరావు, లంక చందు, చంద్రమళ్ల సునీల్, పెదపాటి శాంత రాజు, మందపల్లి కొండలరావు, ఇందుగమల్లి అరుణ, గ్రామంలో ఉన్న ఆయా సంఘాలకు దైవజనులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించాలి

### - రీ ఓపెన్‌కి నో ఛాన్స్ - జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మీకోసం అర్జీలు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా విచారించి అర్జీదారుని సంతృప్తి కర స్థాయిని మెరుగు పరిచి రీ ఓపెన్ ఆస్కారం లేకుండా జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆమె 22 మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమ స్యల పరిష్కార వేదిక పనితీరు, రెవెన్యూ సదస్సుల ఫిర్యాదుల పనితీరుపై సమీక్షించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి శాఖ బృంద స్ఫూర్తితో జిల్లా స్థాయి నుండి సచివాలయ స్థాయి వరకు అర్జీల విచారణ ఫోటోలు అప్లోడింగ్ ప్రతిరోజు తమ లాగిన్ కు వచ్చిన దరఖాస్తులు తమ శాఖ పరిధిలోనివా కాదా విశ్లేషణ చేయాలని, తమ శాఖకు పరిధిలోనిదైతే క్షేత్రస్థాయి విచారణను గడువులోగా పూర్తి చేసి ఎండార్స్మెంట్స్‌తో నాణ్యతతో క్లోజ్ చేయాలని ఆదేశించారు. మంత్రులు నుండి వచ్చే గ్రీవెన్స్ కు ప్రాధాన్యత నివ్వాలని అటువంటి సమస్యలను జిల్లా స్థాయి అధికారి స్వయంగా నాణ్యతతో క్లోజ్ చేయాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు పి జి ఆర్ ఎస్ అర్జీలపై గత డిసెంబర్ నెలలో ఆడిట్ నిర్వహించడం జరిగిందని గడువు దాటిన అర్జీలు లేకుండా నోడల్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు, అన్ని పారామీటర్లను విశ్లేషించి అర్జీదారుడు సంతృప్తి చెందేస్థాయిలో మాత్రమే పరిష్కార సరళి ఉండాలని సూచించారు. ఏపీ సేవా సర్వీసెస్ పిజిఆ ర్ఎస్ సర్వీసెస్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. దరఖాస్తుల నమోదులో అర్జీదారుల సెల్ నెంబర్లు పారామీటర్ల రిమార్కులు స్పష్టంగా నమోదు చేయాలన్నారు. జిల్లాస్థాయి అధికారులకు పీజీఆర్ఎస్ అమలు తీరులో సందేహాలు ఉన్నట్లయితే జిల్లా నోడల్ అధికారి వారిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శివ శంకర్ ప్రసాద్ డ్రామా పీడీ మధుసూదన్ ఐ సి డి ఎస్ పి డి ఝాన్సీరాణి, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దుర్గారావు దొర కలెక్టరేట్ ఏవో కే కాశీ విశ్వేశ్వరరావు డి ఎల్ డి వో మరియు జిల్లా పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి ఎస్ త్రినాధరావు, ఎస్ డి సి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుడు కోడూరి రామకృష్ణ కన్నుమూత


**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం మండలం రంగాపురం గ్రామానికి చెందిన కోడూరి రామకృష్ణ సోమవారం ఉదయం హార్ట్ ఎటాక్ కారణంగా చనిపోవుట జరిగినది, ఈయన అగ్రిగోల్డు ఏజెంటుగా పని చేసి చాలామంది నుండి అగ్రిగోల్డు సంస్థ నందు డబ్బులు కట్టించారు మరియు ఆయన సొంత సొమ్మును లక్షరూపాయలు వరకూ డిపాజిట్ చేయుట జరిగినది. వీరు చాలాకాలం నుండి మనోవేదన చెందుతున్నారు తన డబ్బులు రావటం లేదని తాను కట్టించిన వారికి



సమాధానం చెప్పలేక చాలా ఇబ్బందులు పడుట జరుగుచున్నది రామకృష్ణ వయస్సు సుమారు 65 సంవత్సరములు ఉంటుంది. అలాగే అమలాపురం అగ్రిగోల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పులపర్తి సురేష్ కుమార్ శీలం లంకేశ్వరుడు,వ ఎరియు పరమట శ్రీరామమూర్తి కుటుంబసభ్యులను పరామర్శించేందుకు రావడం జరిగినది.ఇంకా అగ్రిగోల్డ్ రాష్ట్రకమిటీ కార్యదర్శి తిరుపతిరావు, మహిళా కార్యదర్శి నాగలక్ష్మి ఫోన్ ద్వారా కుటుంబసభ్యులను పరామర్శించారు.


## దివ్యాంగులను వేధిస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తాం

### - ఏ.ఐ.డి.ఆర్.ఎఫ్.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్థిక భారాన్ని సాకుగా చూపి దివ్యాంగుల పింఛన్లను శాశ్వతంగా తొలగించే కుట్ర కూటమి ప్రభుత్వం చేస్తుందని అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్ ఆరోపించారు. ఆదివారం అయిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగుల పింఛన్లు పొందుతున్న సుమారు ఎనిమిది లక్షల మంది లబ్ధిదారులను కూటమి సర్కార్ దొంగలుగా చిత్రీకరిస్తుందన్నారు. 2019 -24 మధ్యకాలంలో దివ్యాంగుల పింఛన్లు పొందుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించడం తాము స్వాగతిస్తామన్నారు. 2010 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహించిన సదరం ధ్రువీకరణ పత్రాలను దివ్యాంగులకు మరలా వైద్య పరీక్షలు నిర్వహించడం అంటే ఆ పత్రాలు జారీచేసిన ప్రభుత్వ వైద్యులను అవమానించడం వేధించడమేనని పేర్కొన్నారు. నకిలీ దివ్యాంగులను ఏరివేస్తే తమకు అభ్యంతరం లేదని, తనిఖీల పేరుతో అర్హులైన దివ్యాంగులను వేధిస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## జల్లి సుజాత ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అంబేద్కర్ కాలనీ లో ఉన్న మిషనరీ వయో వృద్ధుల ఆశ్రమములో సాయి సంజీవిని మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు జల్లి సుజాత ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు బన్స్ ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జల్లి సుజాత మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వరద ప్రభావిత ప్రాంతలో అనేక సేవలు అందించామని శీతకాలం వల్ల చలికి ఇబ్బందులు పడకుండా వృద్ధులకు రగ్గులు బన్స్ ఫ్రూట్స్ పంపిణి చేశామని తెలిపారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న సుజాత ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమల ట్రెజరర్ గుర్రాల అమల తదితరులు పాల్గోన్నారు.

## 44 సంవత్సరాల క్రితం చిన్ననాటి స్నేహితులు అపూర్వ కలయక

### తాము చదివిన పాఠశాల అభివృద్ధికి 6 లక్షలు విరాళం

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలిశారు.సుమారు 44 సంవత్సరాలు క్రితం చదువుకున్న పాఠశాలలో కలుసుకున్న చిన్న నాటి స్నేహితులు. అందరూ ఎక్కడెకడో ఉంటూ,ప్రస్తుత కాలంలో అందరూ ఎవరి పనులలో వాళ్ళు బిజీగా వున్నా కాని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకోవాలనే ఆలోచనతో పాఠశాల విద్యార్థులు కలుసుకొన్న సందర్భంగా అందరూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి రాయవరం శ్రీరామయ్య జెడ్పీ ఉన్నత పాఠశాల వేదికగా నిలిచింది.అయితే 1972-79 సంవత్సరాల లో రాయవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకూ ఈ విద్యార్థులంతా విద్యాభ్యాసం చేశారు. అయితే తిరిగివారంతా కలుసుకున్న సందర్భంగా అనేక విష్యాలు గురించి మాట్లాడుకొని,పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని అందరూ భావించి వారంతా కలిసి రూ.6 లక్షల వరకు చెకరించి శాశ్వత నిర్మాణానికి




విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇదే విషయాన్ని పాఠశాల హెచ్ఎం వీఎస్ సునీతకు తెలియజేసిన వెంటనే కృతజ్ఞతలు తెలిపారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికకు కృషి చేసిన ఆర్ వీవీ సత్యనారాయణచౌదరిని దుశ్శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. పూర్వ విద్యార్థులంతా కలిసి మరోసారి పాఠశాల ఆవరణలో తీపి జ్ఞాపకంగా గ్రూపు ఫొటో దిగారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తాడి వెంకట లక్ష్మి, నారాయణరెడ్డి, మల్లిడి సూరారెడ్డి, నిడసన మెట్ల సత్యకాశీఈశ్వరరావు, కె.నాగమోహన్రావు, కర్రి వెంకటరెడ్డి, కాకి రామకృష్ణ, కర్రి సత్యనారాయణరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## మహిళలకు పూర్తి స్థాయి స్వేచ్ఛ ఉందా...?

### కాకినాడ యుటిఎఫ్ సభలో ప్రశ్నించిన ఛైర్‌పర్సన్ రాణి



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆడదే ఆధారం అని మహిళ లేనిదే ఏ రంగంలోని రాణించలేరని మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని మండపేట మున్సిపల్ చైర్ పర్సన్ రాణి పేర్కొన్నారు. కాకినాడ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 17వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహా సభల్లో ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి అని పేర్కొన్నారు.ఏ రంగంలో వారైనా ఉన్నత స్థితికి చేరుకోవాలంటే గురువుల తర్ఫీదు ఎంతగానో దోహదపడుతుందని ప్రస్తుత సమాజంలో మహిళలకు పూర్తిస్థాయి స్వేచ్ఛ లేదని అణిచివేతకు గురవుతున్నారని ఆవేదనకు గురైన్నారు. సావిత్రి బాయిపులే పోరాట పటిమతో మహిళలు గడప నుండి బయటికి వచ్చి విజయాలు సాధించారని గుర్తుచేశారు. ఈ సభ ద్వారా ఇక్కడ వచ్చిన మహిళలు అంతా మహిళా రిజర్వేషన్ ద్వారా వచ్చారని 50% అయినా మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తే అన్ని రంగాలలోనూ ముందుకు దూసుకెల్తామని తెలిపారు.




## జూద క్రీడలు వద్దు.. సాంప్రదాయ సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలి

**కోరంగి ఎస్ఐ సత్యనారాయణ**

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు కోరంగి ఎస్ఐ సాంప్రదాయ సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలని, జ్యూద క్రీడలు వదిలిపెట్టి, సంప్రదాయ క్రీడలతో సంక్రాంతి జరుపుకోవాలని అన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల ప్రకారం కోరంగి పోలీస్‌స్టేషన్ పరిధి పాత కోరంగిలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్రాంతి వేడుకలు మన గ్రామీణ వాతావరణంలో ఆటపాటలతో సంక్రాంతి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటాం..

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 4 వ తేదీన రాజమండ్రిలో జరిగిన గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు హాజరై తిరుగు ప్రయాణంలో రంగంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కాకినాడ రూరల్ గైగోలుపాడుకు చెందిన మణికంఠ, అశోక్‌నగర్‌కు చెందిన చరణ్ ల కుటుంబ సభ్యులను అన్నివిధాలా ఆదుకుంటామని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన బాధితుల నివాశాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి జనసేన పార్టీ తరుపున రూ. 5 లక్షల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందడం భాదాకరమని. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.





# గ్రామాభివృద్ధికి నిధులు మెరుగ్గా వస్తున్నాయ్..!

**- విజయవంతమైన కత్తిపూడి గ్రామ సభ - సహకరించిన జనసేన పార్టీ శ్రేణులు**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో నిధులు మెరుగ్గా మంజూరు అవుతూ ఉన్నాయని కత్తిపూడి పంచాయతీ సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి పంచాయతీ వద్ద మూడవ తేదీన నిర్వహించగా జనసేన పార్టీ శ్రేణులు అభ్యర్ధనతో వాయిదా పడిన గ్రామ సభను తిరిగి సోమవారం నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 2019-2024 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు అంతగా లేక అభివృద్ధి చేయలేక పోయాం అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో అభివృద్ధికి నిధులు విడుదల అవుతున్నందున గ్రామాభివృద్ధి అవకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొల్లు కొల్లు వెంకట సత్యనారాయణ పిలుపును ఇచ్చారు. షమమయ గ్రేడ్ 1 కార్యదర్శి యాళ్ళ భోళా శంకరుడు మాట్లాడుతూ ... ప్రస్తుతం గ్రామ ప్రజల సామూహిక, సిమాజిక అభివృద్ధికి సంబంధించిన కాంక్రీటు సిమెంట్ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి ప్రజా విజ్ఞప్తులను స్వీకరిస్తూ ఉన్నాం అన్నారు. సామాజిక భద్రతా పింఛన్లకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పథకంలో భర్త మరణించగా ఆయన భార్యకు ప్రస్తుతం పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని, అర్హులైన అందరికీ వివిధ విభాగాల కింద మంజూరు చేసే పింఛన్లకు సంబంధించి ప్రభుత్వ వెబ్సైట్ ఇంకా తెరచు కోలేదని, అది తెరుచుకున్న వెంటనే మిగతా వారికీ కూడా పింఛన్లను అంతర్జాలంలో నమోదు చేస్తాం. అది ఎప్పుడు అనేది కూడా ప్రజలకు ముందుగా తెలుపుతామని వివరించారు. వెబ్సైట్ ఆగిపోయింది అంటున్నారు... మరి ఏడాది క్రితం నమోదు చేసుకున్న పింఛను దరఖాస్తుల పరిస్థితి ఏంటని తమ సందేహాన్ని వ్యక్తం చేయగా వాటి తాలూకూ వివరాలు చెరిగి పోయాయి. వారందరూ మళ్ళీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని కార్యదర్శి యాళ్ళ భోళాశంకరుడు సందేహ నివృత్తి చేసారు. కాకినాడ జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు కరణం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజల విజ్ఞప్తులను స్వీకరిస్తున్న అధికారులు ఆ తర్వాత ఆయా అభివృద్ధి పనులను చేయకపోతే వారిని మేం ప్రజల తరఫున అడుగుతాం అన్నారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను కార్యదర్శి యాళ్ళ భోళా శంకరుడు స్వయంగా నమోదు చేసుకున్నారు. ఈ దఫా తెలుగు దేశం, జనసేన పార్టీ శ్రేణులు, ప్రజలూ కూడా పూర్తిగా సహకరించడంతో గ్రామ సభ సజావుగా జరిగి విజయ వంతమైంది. శంఖవరం మండల పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్, వార్డు సభ్యులు జీలకర్ర లక్ష్మణ్, సచివాలయం 2 కార్యదర్శి మేడిబోయిన వీరబాబు, కేళంగి జనార్ధన్, పంచాయతీ జేఏబిసీ. జి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యానంలో ప్రజా ఉత్సవాలు ప్రారంభం

**ముఖ్య అతిథులుగా పుదిచ్చేరి మంత్రులు రాక**



**యానం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అంతర్భాగమైన కేంద్రపాలిత ప్రాంతపుదుచ్చేరి గవర్నమెంట్ కు సంబంధించిన యానం పట్టణంలో ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహిస్తున్న ప్రజా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. యానం మాజీ మంత్రి, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ఈఫల ,పుష్ప ప్రదర్శన, వేడుకలు ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలలో ఫలాలు, రైతులు వ్యవసాయం ద్వారా సేకరించిన పూలు, పూల మొక్కలు, పండ్లు, రకరకాల పిండి వంటలతో ఆహారాలు, చిన్నపిల్లలు ఆడుకునే ఎగ్జిబిషన్ స్టాల్స్, ఇవన్నీ జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. ఫల,పుష్ప ప్రదర్శనకు వేల సంఖ్యలో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు యానం, తాళ్ళరేవు, ముమ్మిడివరం, కోరంగి, కాకినాడ పట్టణాల నుండి ప్రతి సంవత్సరం జరిగే ఈ వేడుకలలో పాల్గొంటారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొంటారని, పార్కింగ్ మరియు ప్రజల అవసరాలకు తగినట్లుగా ఎంట్రీ ఎగ్జిట్ లు ఏర్పాటు చేశారు. ప్రజా ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, అధిక సంఖ్యలో ప్రజలు వీక్షిస్తారని నిర్వాహకులు స్టేజ్ లేజర్ లైటింగ్ తదితర ఏర్పాట్లు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఇప్పటికే పుదుచ్చేరి నుండి మంత్రులు అతిథుల యానంకు చేరుతున్నారు. ప్రభుత్వం నిర్వహించే ఈ ప్రజా ఉత్సవాలు ప్రజలకు వినోదం సంతోషం కలిగించాలని ఏర్పాట్లు చేస్తున్నట్లు, చేసిన ఏర్పాట్లను దగ్గరుండి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మాల్లాడి కృష్ణారావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో యానం అధికారులు స్థానిక నాయకులు ఉన్నారు.

# కోరంగి అభయారణ్యంలో పక్షుల గణన పూర్తి

**కొత్త పక్షులతో కళకళలాడుతున్న కోరంగి మడ అడవులు**

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల పరిధిలోని కోరంగి లో ఉన్న దేశంలోనే అతిపెద్ద రెండవ మడ అడవిగా పేరుగాంచిన కోరంగి వన్యప్రాణి విభాగం ప్రాం తంలో పక్షుల గణన కార్యక్రమం పూర్తి చేశారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ ఎస్ ఎస్ వరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కోరంగి ప్రాంతానికి విదేశాల నుంచి వచ్చిన వలస పక్షులను గుర్తించే కార్యక్రమాన్ని



చేపట్టామని, వన్యప్రాణి విభాగ సీనియర్ శాస్త్రవేత్తలు, ఫోటోగ్రాఫర్లు, వాలంటీర్లు (విద్యార్థులు) 80 మంది 12 బృందాలుగా ఏర్పడి బోట్లపై సముద్ర గోదావరి తీర వెంబడి ఉన్న ప్రాంతాలకు వెళ్లి కొత్త కొత్త రకరకాల పక్షులను తమ కెమెరాల్లో బంధించారు. ఈ కార్యక్రమంలో పక్షుల పరిశీలకుడు మహేష్, ఎఫ్ ఎస్ ఓ కే సిద్ధార్థ, వీరభద్రరావు, ఎఫ్ బి ఓ మహేష్, బీట్ ఆఫీసర్ గోపి కోరంగి వన్యప్రాణి విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఉద్యమాల్లో పాల్గోనాలి

**- ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం దావ్లే**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా రెండో రోజు మహిళా సదస్సు యన్ అరుణకుమారి అధ్యక్షతన ప్రారంభించారు. ఈమె మాట్లాడుతూ "బాలికలకు బంగారు భవిష్యత్తు ఇద్దాం- బంగారు భారత్ నిర్మిద్దాం" అని తెలిపారు. లింగ వివక్షతలు నేటికీ కొనసాగుతూనే ఉంది అని, వీటి నిర్మూలన విద్యా ద్వారానే సాధ్యం అవుతుంది అని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావ్లే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల పూర్తి అయినా, నేటికీ మహిళలపై లైంగిక వేధింపులు, దోపిడీ కొనసాగుతూనే ఉండుట ఆందోళన కలిగిస్తోంది అని తెలిపారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన సమాన అవకాశాలు నేటికీ మహిళలకు అందిన ద్రాక్షగా ఉన్నాయి అని తెలిపారు. రాజకీయ, ఆర్థిక సామాజికంగా నేటికీ వివక్షతను కుటుంబ స్థాయి నుంచి ఎదుర్కొంటున్నారని తెలిపారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ వంటి సంఘసంస్కర్తలు మహిళా అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. గృహ హింస పెరుగుతుంది అని తెలిపారు. స్ట్రక్చరల్ వయోలెన్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతన పెన్షన్ విధానం లోనే ఆర్థిక దోపిడి ఉంది అని సీనియర్ మహిళా నాయకురాలు సంయుక్త తెలిపారు. ఉద్యమాల్లో మహిళలు పాల్గొనాలి యుటిఎఫ్ రాష్ట్ర మాజీ మహిళా కార్యదర్శి సి కమలకుమారి పేర్కొన్నారు. మరో రాష్ట్ర మహిళా కార్యదర్శి కె విజయగౌరి మాట్లాడుతూ నేటికీ వేతన వ్యత్యాసాలు కొనసాగుతూనే ఉండుట ఆందోళన కలిగిస్తోంది అని తెలిపారు. మహిళా నాయకురాలు వసుంధర మాట్లాడుతూ మధ్య యుగం కాలంలో దేశంలో మహిళలపై వివక్షత ప్రారంభమై, నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి అని తెలిపారు. వీటిని ఎదుర్కొనడానికి ఫెమినిస్ట్ ఉద్యమాలు ద్వారానే లింగ వివక్షతలు తొలగుతాయని, వీటిలో ఉపాధ్యాయ పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు విజయగౌరి, నాగమణి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే
# పైలట్ ప్రాజెక్టుపై అవగాహన ర్యాలీ

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇప్పటికీ భూముల రీ సర్వే జరగని గ్రామాల్లో భూముల రీ సర్వే పైలట్ ప్రాజెక్టుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, గ్రామ సభలను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో శంఖవరం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ - రీ సర్వే గ్రామ సభ అవగాహనా ర్యాలీని సోమవారం నిర్వహించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో మండల తాహసిల్దార్ ఎస్.పోతురాజు నేతృత్వంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ ప్రోత్సాహంతో ఈ ర్యాలీని నిర్వహించారు. మండలంలోని 14 పంచాయతీల సచివాలయాల్లోని అందరు వీఆర్వోలు, మండల రెవెన్యూ కార్యాలయం సిబ్బంది, తెలుగు దేశం, జనసేన పార్టీ శ్రేణులు, ప్రజలు సంయుక్తంగా ప్రచార ప్రదర్శన పత్రాన్ని చేతబూని, నినాదాలు చేస్తూ స్థానిక మండల రెవిన్యూ కార్యాలయం నుంచి మొదలుకొని సచివాలయం 1 వరకూ కిలో దూరం పొడవునా ఈ భారీ జన ప్రదర్శన నిర్వహించారు. మంగళవారం ఉదయం 10.30 గంటలకు శంఖవరం గ్రామంలోను, రౌతులపూడి మండలం కె.వెంకటాపురం గ్రామంలోనూ ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులతో కలిసి అవగాహనా ర్యాలీలు, గ్రామసభ నిర్వహించుటకు ఏర్పాట్లను పూర్తి చేసామని శంఖవరం, రౌతులపూడి మండలాల తాహసిల్దార్ ఎస్.పోతురాజు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జనవరి 20వ తేదీ నుంచి భూములను రీ సర్వే చేస్తామని ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా




ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని రీ సర్వే చేస్తామని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూముల తగాదాలను పరిష్కరిస్తామని ప్రకటించారు. 200 ఎకరాలకు ముగ్గురు అధికారులను పెట్టి, రోజుకు 20 ఎకరాలు మాత్రమే సర్వే చేసి, పకడ్బందీగా లెక్కలు తీస్తామన్నారు. పైలెట్ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత గ్రామ సభలను పెట్టి క్యూ ఆర్ కోడ్‌తో పాస్ బుక్స్ జారీ చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని, రీ సర్వేపై గ్రామాల్లో జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ఆదేశించింది. దీంతో కాకినాడ జిల్లా కలెక్టర్ సమ్మోహన్ సగిలి ఆదేశాల మేరకు శంఖవరంలో నిర్వహించిన ఈ అవగాహన జనప్రదర్శనలో శంఖవరం ఉప సర్పంచ్ చింతంనీడి కుమార్, మండల సర్వేయరు దాలి రాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బసవా రేవతి, మండల ఎన్నికల అధికారి సూర్య, శంఖవరం గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్
# పీజీఆర్ఎస్‌కు 339 అర్జీలు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు సంతృప్తికరమైన పరిపరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జేడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణబీ కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కేవి.రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మండలంలో ఇసుక మాఫియా హల్చల్

**చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం:రైతులకు త్రాగునీరు, సాగునీరు అందించే ఏలేరు ప్రధాన కాలువ ప్రజలకు బహుళ ప్రయోజన కారిగా ఉంది.దీనిపై వివిధ మండలాలను కలిపే వంతెనలు, గ్రోయిన్, పైప్ లైన్లు ముఖ్యంగా గ్యాస్ పైప్ లైన్ ఉన్నాయి. వీటన్నిటికీ భారీ నష్టాన్ని అక్రమ ఇసుక తవ్వకాలు వల్లే జరిగింది.అనేకమంది రైతుల పంట భూములు కోతకు గురై ప్రధాన కాలువ గర్భంలో కలిసిపోతున్నాయి. ఇదంతా కేవలం అక్రం ఇసుక మాఫియా వల్లే.అధికారులు ఎన్నిసార్లు ఏలేరు ప్రధాన కాలువలో ఇసుక తవ్వరాదని హెచ్చరికలు జారీ చేసిన ఇసుక మాఫియా తగ్గేదే అంటున్నారు.రేయింబవళ్లు జెసిబి లతో తవ్వి



లారీలు,ట్రాక్టర్ల పై తరలిస్తున్న అధికారులు చూసి చూడనట్టు ఊరుకుంటున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక వాహనాలు అధికారులు కళ్ళ ఎదుట తిరుగుతూ ఉన్న ఏ అధికారి ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు ఆక్షేపిస్తున్నారు. రాజకీయ పైరవీలు కొంతమంది, కొంత మంది అధికారులకు చేతులకు అవినీతి కంపు అంటుకోవడంతో అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతూనే ఉందని ప్రజలు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. కోట్లాది రూపాయలు ప్రజాధనం వీక్షించి నిర్మించిన కట్టడాలు రెండు మూడు ఏళ్లలోనే నీట మునిగుతున్నాయి.గత ఆరు సంవత్సరాల క్రితం నీట పాలైనే వారదులను ఇప్పటివరకు నిర్మించలేకపోయారు.

దీంతో పలు మండలాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు అనేక అష్ట కష్టాలు పడుతున్నారు.కానీ నాయకులు కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి ఏ విధమైన ప్రయత్నం చేయకపోగా ఇసుక అక్రమ మాఫియాను అరికట్టే ప్రయత్నం కూడా చేయటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



## గాలింకి వారి పుట్టినరోజు వేడుకలో
# పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో ఘనంగా జరిగిన గాలింకి వారి మొదటి పుట్టినరోజు వేడుకకు గాలింకి రాము ఆహ్వానం మేరకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని చి: రీతూని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎ.సి.వై రెడ్డి విగ్రహ ఆవిష్కరణ మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం విశ్వం వాయిస్ న్యూస్:**
జెండాపంజా రోడ్ మద్దూరి అన్నపూర్ణయ్య పార్కు నందు రాజమండ్రి మాజీ మున్సిపల్ చైర్మన్,మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ రాష్ట్ర డ్రైనేజ్ బోర్డు చైర్మన్ ఎ.సి.వై రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పాల్గొన్నారు.





మంగళవారం/7/జనవరి/2025
www.viswamvoice.com
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# అందరూ ఐశ్వర్య బియ్యాన్ని వాడండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి

**సినీ నటి రేణుదేశాయ్**
**ఐశ్వర్య గ్రూప్ నూతన ఉత్పత్తులు లాంఛనంగా మార్కెట్లో విడుదల**
**ఇక నుంచి బియ్యంతో పాటు అందుబాటులో ఇడ్లీ రవ్వ , బియ్యం రవ్వ, వరిపిండి**




**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజానగరం వేదికగా నరేంద్రపురం వెళ్లే దారిలో గల ఐశ్వర్యగ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ నుంచి కొత్తగా మూడు రకాల ఉత్పత్తులను ప్రముఖ సినీ నటి, ముఖ్య అతిథి రేణుదేశాయ్ ఆదివారం ఆవిష్కరించి, మార్కెట్లో విడుదల చేసారు. ఎస్ బి ఐ డిజిఎం ప్రమోద్ కుమార్ కూడా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఐశ్వర్య గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ జొన్నాడ సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ జొన్నాడ శ్రీధర్, డైరెక్టర్ మోహన కృష్ణ,జీఎం లక్ష్మి శ్రీనివాస్, ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ కె పాల్గొన్నారు. ఇప్పటివరకు బియ్యం, దంపుడు బియ్యం వంటి ఉత్పత్తులను అందిస్తున్న ఐశ్వర్య బ్రాండ్ ఇప్పుడు సగర్వంగా అల్పాహారంలో కూడా ఆరోగ్యానికి తోడ్పడే ప్రొడక్ట్స్ ని మార్కెట్లోకి తీసుకొచ్చింది. సూపర్ క్వాలిటీతో ఐశ్వర్య ఇడ్లీ రవ్వ ,దంపుడు క్వాలిటీ బియ్యంతో వరినూక ( రైస్ రవ్వ ),దంపుడు బియ్యం క్వాలిటీతో పెసలు బియ్యం రవ్వ (హై ప్రోటీన్ రవ్వ ), వరి పిండి (బియ్యం పిండి) ,పెసల బియ్యం పిండి ఈ 5 ఉత్పత్తులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రేణుదేశాయి మాట్లాడుతూ ఐశ్వర్య బ్రాండ్ వారు ఎంతో రీసెర్చ్ చేసి అందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎంతో బాధ్యతతో దంపుడు బియ్యాన్ని గత సంవత్సరం మార్కెట్ లోకి తీసుకు వచ్చారని, ఈ రోజు ఇంకా 5 రకాలు మంచి ఆరోగ్యాన్ని పెంపొందించే ప్రొడక్ట్స్ ని తీసుకు రావడం, వాటిని తాను ఆవిష్కరించడం చాలా సంతోషం గా ఉందని చెప్పారు, అందరూ ఈ మంచి ప్రోడక్ట్స్ ని తప్పకుండా వాడి చూడాలని ఆమె సూచించారు.తప్పకుండా ఈ 5 ప్రోడక్ట్స్ అందరికీ నచ్చుతాయని ఆమె ఆకాక్షించారు. గత 3 నెలలుగా నేను స్వంతంగా మా ఇంట్లో వాడి చూసి క్వాలిటీతో సంతృప్తి పొందిన తరువాతనే చాలా ఇష్టంగా ప్రమోషన్ కి ముందుకు వచ్చానని ఆమె స్పష్టం చేసారు. సంస్థ ఎండీ శ్రీధర్ మాట్లాడుతూ మా ఈ ప్రోడక్ట్స్ లో ఫైబర్ రిచ్ ,ప్రోటీన్ రిచ్ , ఎన్నో పోషకాలు ఉంటాయని, ముఖ్యంగా అందరికీ అందుబాటు ధరలలో మా ఈ కొత్త ఉత్పత్తులని మార్కెట్ లో అందిస్తున్నామని వెల్లడించారు. అన్ని రైస్ షాప్స్,కిరాణా, జనరల్ స్టోర్స్ ,సూపర్ మార్కెట్స్ లో మా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందుకు సంబంధించిన కొత్త యంత్రాలను కూడా ప్రారంభించామన్నారు. తమ తత్పత్తులను ప్రోత్సహించి ఆదరించాలని ఆయన కోరారు.

# హైందవ శంఖారావానికి భారీగా తరలి వెళ్ళిన హిందూ బంధువులు

**- హిందూ బంధువులకు కృతజ్ఞతలు**




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ కేసరపల్లిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హైందవ శంఖారావానికి విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి నాయకులు కంబాల ఆధ్వర్యంలో జగ్గంపేట రాజానగరం నియోజకవర్గాల నుంచి ప్రజలు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు కొంతమూరు నాలుగోవ బ్రిడ్జి వద్ద హిందూబంధువుల బస్సులకు జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ హైందవ శంఖారావం సభకు జగ్గంపేట,రాజానగరం నియోజకవర్గాల నుంచి 45 నుంచి 50 బస్సులో ప్రజలు భారీగా తరలివెళ్లారన్నారు.విశ్వహిందూ పరిషత్ ఆదేశాల మేరకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన ఆధ్వర్యంలో రవాణా, త్రాగునీరు ఏర్పాటు చేశామన్నారు. భారతదేశంలో హిందువులపై జరుగుతున్న దాడులతో ప్రతి హిందువు రగిలిపోతున్నాడని, యూనివర్సల్ సివిల్ కోడ్ కచ్చితంగా అమలు చేయాలన్నారు. మత మార్పిడి దేశభద్రతకు ముప్పుని, మతం అనేది జీవిన విధానమని, దేవాలయాలు మీద ప్రభుత్వఅజమాయాషి సరికాదని, దేవాలయాలను హిందువులే సంరక్షించు కోవాలన్నారు. భారతీయ దేశాన్ని అన్యమత దేశంగా మార్చాలనుకుంటున్న, విదేశీ శక్తులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. హైందవ శంఖారావానికి విచ్చేసిన హిందూ బంధువులందరికీ కంబాల కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ,రామసేన కార్యకర్తలు, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా హత్యల్లో తెలంగాణాలో ఒక న్యాయం, ఆంధ్రప్రదేశ్ లో ఒకన్యాయమా !

**మేడా శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం..**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
తెలంగాణా లో జరిపిన సినిమా హత్యకు 2 కోట్లు ఒక ఉద్యోగం ఆంధ్రప్రదేశ్ లో రెండు సినిమా హత్యలు లకు 10 లక్షలా దిల్ రాజ్ ఇది నీకు తగునా ! అని రాష్ట్రయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆక్షేపణ చేసారు. హైదరాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద గల సంధ్య థియేటర్ లో పుష్పా సినిమా కు వచ్చిన సినిమా హీరో అల్లు అర్జున్ ను చూడటానికి వచ్చిన తొక్కిసిలాట ఘటనలో తల్లి రేవతి చనిపోయారు. ఆఘటనలో బిడ్డ తేజ నేటికి కోలుకోలేని స్థితిలో వున్నారు . ఆ ఘటనలో పెద్దమనిషి పాత్ర పోషించిన సినీ నిర్మాత దిల్ రాజ్ అల్లు కుటుంబంతో ఒక కోటి , పుష్ప యూనిట్ నుండి ఒక కోటి దగ్గర వుండి ఇప్పించారు. మృతురాలు భర్త కు ఉద్యోగం సైతం ఇప్పించనున్నారు. చికిత్స పొందుతున్న తేజ వైద్య ఖర్చులు సైతం బరాయిస్తున్నట్టు ప్రకటించు కున్నారు. నిజానికి ఆ ఘటనలో అల్లు అర్జున్ అభిమానులను సంధ్య థియేటర్ వద్దకు రండి అని పిలుపు ఇచ్చినట్టు ఎక్కడా ఆధారాలు లేవు . రామ్ చరణ్ హీరోగా వస్తున్న "గేమ్ చేంజర్ "సినిమా ప్రీ ఈవెంట్ ఫంక్షన్ రాజమండ్రి వేమగిరి ప్రాంతం వద్ద జరుగుతుంది మెగా అభిమానులు తరలి రండి అని సినిమా యూనిట్ నిర్వాహకులనుండి బారిగా పిలుపునిచ్చారు. అందుకు అవసరమగు అధికారిక సహాయ సహకారాలను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్, ఎస్పీ దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి , మంత్రి వర్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారికంగా గేమ్ చేంజర్ ఈవెంట్ ను ప్రోత్సాహించారు. ఒక ప్రైవేట్ కార్యక్రమానికి ప్రభుత్వం నుండి ఈ విధంగా అండ దండలు ఇవ్వటం ఆంధ్రప్రదేశ్ లో ఇదే మొదటి సారి అనుకుంటున్నాము . గేమ్ చేంజర్ సినిమా యూనిట్ పిలుపు మేరకు యువత బారిగా తరలి వచ్చారు . ఇద్దరు యువకుల అకాల మరణానికి కారకులయ్యారు . తెలంగాణాలో జరిగిన ఘటనకు మొత్తంగా రెండు కోట్లు, ఒక ఉద్యోగం, వైద్య ఖర్చు లుకు బాధ్యత వహించిన దిల్ రాజ్ ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి లో జరిగిన సినిమా హత్యలకు 10 లక్షలతో చేతులు దులుపు కోవటం తగునా ! దిల్ రాజ్ అని ఆయన హితవు పలికారు. అల్లు కుటుంబాన్ని బెదిరించి మరి పెద్ద మొత్తంలో బారిగా నష్ట పరిహారం ఇప్పించిన దిల్ రాజ్ మెగా కుటు ంబం పట్ల మెతక వైఖరితో బాధిత కుటుంబానికి ఎందుకు అన్యాయం చేస్తున్నట్టో దిల్ రాజ్ సమా ధానం చెప్పాలి. అల్లు కుటుంబంకు ఒక న్యాయం. మెగా కుటుంబానికి మరో న్యాయంగా దిల్ రాజ్ వ్యవహరించటం పెద్ద మనిషి హోదాకు తగదు, బాధిత కుటుంబాలకు చెరో రెండు కోట్లు , వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశం కల్పించాలని చంద్రబాబు కూటమి సర్కార్ ను, నిర్మాత దిల్ రాజ్ ను,గేమ్ చేంజర్ సినిమా యూనిట్ ను అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు.

# పేపర్ మిల్లు కార్మికులకు విప్లవ జేజేలు

**న్యాయమైన సమ్మెకు సిపిఐ ఏఐటియుసి మద్దతు**
**కార్మికులారా పెట్టుబడి దారి రాజకీయ పార్టీల నాయకుల మాటలు నమ్మి మోసపోకండి**
**కార్తికేయ మిశ్రా కమిటీ కాలయాపన కోసమే**
**యాజమాన్యం అధికార పార్టీ నాయకులు ఒక చెట్టుకొమ్మలే**
**కార్మిక సోదరులారా లాలూచీ రాజకీయాలు వద్దు..విప్లవ పోరాటాన్ని కొనసాగించండి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు పిలుపు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గత మూడు రోజులుగా వేతన ఒప్పందం కోసం న్యాయమైన డిమాండ్స్ కోసం పేపర్ మిల్ కార్మి కులు సమ్మె చేస్తున్న యాజమాన్యం ,ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు సిపిఐ ఏఐటీయూసీ జిల్లా కమిటీలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాయని భవిష్యత్తులో వారు చేసే పోరాటానికి సిపిఐ ఏఐటీయూసీ వివిధ ప్రజా సంఘాలు అండగా ఉంటాయని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రకటన విడుదల చేశారు కార్మికుల కష్టాన్ని శ్రమను దోచుకుంటున్న ఆంధ్ర పేపర్ మిల్ యాజమాన్యం కార్మికుల జీవితాలతో చెలగాట మాడు తుందని వారు అన్నారు ప్రతి ఏడాది రూ 250 కోట్లు పైగా లాభాలు ఆర్జిస్తున్న పేపర్ మిల్లు యాజమాన్యం ఈ లాభాలకు కారణమైన కార్మికుల ను మాత్రం నష్టాల ఊబిలోకి నెట్టు పడుతుందని వారు తెలిపారు పాత వేతన ఒప్పందం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్న కార్మికులకు కొత్త వేతన ఒప్పందం చేయలేదన్నారు కనీసం ఎన్నికలు పూర్తయి ఐదు సంవత్సరాలు గడుస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించలేదన్నారు పలు న్యాయమైన డిమాండ్స్ కోసం కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడి పలుమార్లు సమ్మెలు వివిధ రూపాల ఆందోళనలు చేసిన యాజమాన్యం మొండిగా వ్యవహరించిందని వారు పేర్కొన్నారు దీనికి ప్రధాన కారణం కార్మికులకు న్యాయం చేసే కార్మిక శాఖ యాజమాన్యానికి అమ్ముడు పోయిందని మధు రాంబాబు విమర్శించారు. ఏ ప్రభుత్వం అధికారులు ఉంటే వారు మాకు న్యాయం చేస్తారని కార్మికుల ఆశించారని తీరా ఆయా పార్టీల నాయకులు యాజమాన్యాన్ని లొంగదీయలేక పోయారని మధు ఆరోపించారు.

కార్మిక సోదరులారా !

ప్రపంచ చరిత్రలో కార్మికులు పోరాటం చేయకుండా ఏ హక్కులు డిమాండ్స్ నెరవేరలేదు ఇప్పటికైనా లాలూచీ రాజకీయాలను మానండి మీ సమ్మెను కొనసాగించండి యాజమాన్యం దిగచ్చే వరకు మీ పోరాటాన్ని ఆపకండి యాజమాన్యం అక్రమ లాకౌట్ బోర్డు కార్మికుల్ని బెదిరించడం కోసమే ఇలాంటి తాటాకు చప్పుళ్ళు కు బెదిరిపోకండి మీరు చేసే పోరాటానికి రాజమండ్రి ప్రజానీకం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది మీ పోరాటానికి అండగా ఉంటుంది.

# ఫ్లెక్సీ ఏర్పాటులో గెడ్డం అనిల్ పై జరిగిన దాడిని ఖండించిన పెందుర్తి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా**
సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామంలో జనవరి ఒకటి తెల్లవారు జామున తెలుగుదేశం పార్టీ కార్యకర్త గెడ్డం అనిల్ పై కొందరు వ్యక్తులు కావాలనే ఉద్దేశపూర్వకంగా కక్ష సాధింపు చర్యగా కూటమి ఫ్లెక్సీని ఏర్పాటు చేసుకునే నేపథ్యంలో బేళ్ళు తోనూ,ఇటుకలతోనూ దాడి చేయడం చాలా బాధాకరమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాల నిర్వహణ వ్యవహారాల పర్యవేక్షణ (క్యాబినెట్ హెూదా) కలిగిన పెందుర్తి వెంకటేష్ తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ముగ్గళ్ళ గ్రామంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెడ్డం అనిల్ పై బ్లేడుతో దాడి చేసి గాయాలు పాలు చేయడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఇలాంటి సంస్కృతి మండలంలో లేదని కొందరు కావాలనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రెచ్చగొడుతున్న ధోరణి ఎదురవుతుందని తెలిపారు. జరిగిన దాడిపై బాధితుడు ఎమ్మెల్సీ చేయించుకోవడం జరిగిందని పోలీసులు బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్నానని పెందుర్తి అన్నారు. ఈ దాడులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపైనే తరచుగా జరుగుతున్నాయని అన్నారు. అనిల్ పై దాడికి పాల్పడిన వారిలో ఒక వ్యక్తి గతంలో గొంతు కోసి హతమార్చిన కేసులు ఉన్నాయని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైనా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి మా కార్యకర్తకు న్యాయం చేయాలని కోరుతున్నానని అభిరామ్ అన్నారు. పోలీసు డిపార్ట్మెంట్ పై పూర్తిస్థాయి నమ్మకం ఉందని జరిగిన దాడి సంఘటనను మంత్రి నారా లోకేష్ దృష్టిలో పెట్టడం జరిగిందని అన్నారు. న్యాయం జరిగే దిశగా జిల్లా ఎస్పీ,ఐజి,డిజిపి దృష్టికి తీసుకువెళ్లి బాధితునికి న్యాయం జరిగేదిశగా కృషి చేస్తానని అన్నారు. ఇలాంటి దుర్మార్గమైన దాడులకు అధికారులు అడ్డుకట్ట వేయాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని అభిరామ్ అన్నారు. మా కార్యకర్తను పొట్టపై ఇటుకలతో కొట్టి,బ్లేడ్ తో మెడ,పొట్ట,నడుముపై దాడి చేయడం గ్రామ ప్రజలను భయాందోళనకు గురి చేస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త కూటమి ప్రభుత్వ ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం నచ్చక ఈ దాడి చేసినట్లుగా స్థానికులు తెలియజేస్తున్నారని అన్నారు. మండల కూటమి నాయకులు బాధితునికి అండగా నిలబడాలని కోరుతున్నాని సూచించారు. మంచి వ్యక్తిపై ఇలాంటి బాధాకరమైన దాడి జరగడంపై గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జరిగిన దాడి వివరాలను స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు. జరిగిన దాడి సంఘటనపై బాధితునికి న్యాయం జరిగేంతవరకు క్రమశిక్షణతో కూడిన న్యాయపోరాటం చేసే దిశగా బాధితునికి అండగా నిలబడి తగిన సహకారం అందిస్తానని పెందుర్తి అభిరామ్ తెలియజేశారు. ఈ సమావేశంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్రాంతి రంగవల్లుల పోటీలు

**- ఉత్సాహంగా పాల్గొన్న మహిళామణులు.**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక 50వ వార్డ్ లాలాచెరువు వాంబ్మే కాలనీ వద్ద కూటమి ప్రభుత్వం అదేశాల మేరకు జనసేన పార్టీ రాజమండ్రి సిటీ వైస్ ప్రెసిడెంట్ గుత్తుల బుల్లి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వాహకులు గుత్తుల బుల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అదేశాల మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యం లో ఈ ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నామని,ఈ పోటీలలో సుమారు నూటఏభై మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ పోటీలలో విజేతలకు సంక్రాంతి శుభాకాంక్షలతో జనవరి 9 తేదీన సాయంత్రం కూటమి నేతలు సమక్షంలో మహిళలకు బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో సూరిబాబు, రాంప్రసాద్, స్వామి,నానీ, ఫణి, తాతబాబు,అబ్బులు,చిన్న, ప్రసాద్,అనిల్,సుజాత, సునీత, లక్ష్మీ, రాంబాబు, శివ,దుర్గేష్, కుమార్, శ్యాం,శివ, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాబిస్ వ్యాధితో వ్యక్తి మృతి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ :**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన కాండ్రు కాశీ విశ్వనాథ్ ఏకైక కుమారుడు ర్యాబిస్ వ్యాధి తో కాకినాడ జిజిహెచ్ లో జాయిన్ చేసారు.అయితే గత రాత్రి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

# అభివృద్ధి కార్యక్రమాల పై గ్రామ సభలో చర్చ

**- పీసా గ్రామసభ ఉపాధ్యక్షుడు తెల్లం చెల్లన్న దొర (శేఖర్).**




**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
అభివృద్ధి కార్యక్రమాల పై గ్రామ సభలో చర్చజరిగింది. ఈ సందర్భంగా దేవారం పీసా గ్రామసభ ఉపాధ్యక్షులు తెల్లం చెల్లన్న దొర (శేఖర్),శరభ వరం,దేవారం గ్రామ పంచాయితీ సెక్రటరీ లోవబాబు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, దేవారం రెవిన్యూ గ్రామంలో జరిగిన గ్రామ సభకి దేవారం గ్రామ పంచాయితీ సర్పంచ్ తుర్రం రమా దేవీ అధ్యక్షత వహించారు.ఈ గ్రామ సభలో అభివృద్ధి కార్యక్రమాలపై, సంక్షేమ కార్యక్రమాలపై,సైబర్ నేరాలపై,సొసైటీలో లోన్ లు తీసుకున్న వారికి ఈకేవైసి సర్వే గురించి,దువ్యాంగుల పెన్షన్ ఎరిఫికేషన్ చేయటానికి వస్తారని మొదలైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఈ సమస్యలు (1) గ్రామంలో సీసీ రోడ్లు వేయాలని,(2) గ్రామ సమీపంలో ఉన్న కాలువకు తూములు వేయాలని,(3) డ్రైనేజీలు నిర్మించాలని,(4) చిన్నారి గండి గ్రామం వరకు బస్సు ఏర్పాటు చేయాలని,(5)అంగన్వాడీ కేంద్రాలు కొత్తవి నిర్మించాలని,(6) పోతవరం గ్రామంలో చేతి పంపు రిపేర్ చేయించాలని,(7) దేవారం గ్రామంలో చేతి పంపులు కొత్తవి కొట్టాలని,(8) స్మశాన వాటికలో ఉన్న ముళ్ళ పొదలు తొలగించాలని,దేవారం గ్రామ పంచాయితీలో ఉన్న 14 చెరువులకు తూములు కొత్తవి వేయాలని గ్రామ సభ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమస్యలు పరిష్కారం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోతవరం పీసా గ్రామసభ ఉపాధ్యక్షుడు కలుం సూర్య ప్రకాష్,డిజిటల్ అసిస్టెంట్ పి.గణేష్,వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సి.హెచ్.కళ్యాణ్,పంచాయితీ గుమస్తా అడబాల పుల్లా రావు,కారం రామ స్వామి దొర,తెల్లం వెంకన్న దొర,తుర్రం నర్సమ్మ,కొమరం ఇంద్రజ మొదలైన వారు పాల్గొన్నారు.

# విజయవాడలో విశ్వహిందూ పరిషత్ వారు నిర్వహించిన
# హైందవ శంఖారావం సభకు తరలి వెళ్లిన మండల వాసులు



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, 'కూనవరంమండలం' నుంచి నోముల రామారావు, సమరసత సేవ ఫౌండేషన్ డివిజన్ కన్వీనర్ నోముల శ్రీనివాసరావు సారధ్యం లో మండలంలోని అన్ని గ్రామాల నుంచి దాదాపుగా 80 మంది వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది హిందూ బంధువులు తరలి వచ్చారు. దేశ నలు మూలల నుంచి వచ్చిన పీఠాధిపతులుతో సభ అలంకరించబడింది. 'జైశ్రీరామ్' అను నినాదంతో సభా ప్రాంగణమంతా మారుమోగింది.

# జమాల్ ఖాన్ చారిటీ ట్రస్ట్ ద్వారా 5000 చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం




**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు డివిజన్, కూనవరం మండలం కూనవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి రెండు కుటుంబాలకు జమాల్ ఖాన్ చారిటీ ట్రస్టు ద్వారా కుటుంబానికి 5000 చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు అధికారి ఎడవల్లి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాశరావు,సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ కుమార్,చెలికాని ఉమామహేశ్వరరావు,షరీఫ్, వెంకటేశ్వరావు, పారి సోమయ్య, ఎచ్చు రాము,ఎడ్ల రాంబాబు తదితరులు ఉన్నారు.



# విద్యార్ధులకు ఆరోగ్య కిట్లను పంపిణీ చేసిన చింతూరు ఐటీడీఏ పీఓ

**చింతూరు,కోతులగుట్ట కే జీ బీ వి పాఠశాల ల విద్యార్థినులకు ఆరోగ్య కిట్లు పంపిణీ**

**విద్యార్థినులు వ్యక్తిగత ఆరోగ్య అలవాట్లు,పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలనీ సూచన**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు కే జీ బీ వి పాఠశాల మరియు కూనవరం మండలం కొత్తులగుట్ట కే జీ బీ వి పాఠశాలను సోమవారం చింతూరు ఐటీడీఏ పీఓ అపూర్వ భరత్ సందర్శించారు. అందులో భాగంగా కే.జి.బి.వి. కోతులగుట్ట, కూనవరం పాఠశాలను సందర్శించిన సందర్భములో విద్యార్దులను పరిశీలించగా చర్మ సంబందిత వ్యాదులతో భాధ పడుతున్నట్లు గమనించారు. విద్యార్దుల ఆరోగ్యము పట్ల ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రాజెక్టు అధికారి పైలెట్ ప్రాజెక్టు గా 260 ఆరోగ్య కిట్లను సోమవారం అందజేశారు.అలాగే కే.జి.బి.వి. చింతూరు విద్యార్దులకు కూడా ఆరోగ్య కిట్లు అందజేశారు. చింతూరు కస్తూరిబా బాలికల పాఠశాల లో సోలార్ ప్యానెల్ లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలియపర్చారు. ఈ విషయం పట్ల విద్యార్దులు అందరు సంతోషం వ్యక్త పరిచారు. మరొక వారము రోజులలో కే.జి.బి.వి. కోతులగుట్ట విద్యార్దులకు అందజేస్తామని తెలియపర్చారు. ఈ సందర్భముగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, విద్యార్దులు అందరు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలని అలాగే పరిసరములు పరిశుభ్రముగా ఉండే టట్లు చేసుకోవాలని, మంచి ఆరోగ్యపు అలవాట్లు చేసుకోవాలని, మంచిగా చదువుకొని ఉన్నత ఉద్యోగములు సాదించాలని తెలియపర్చారు. ఈ కిట్ లలో కొబ్బరి నూనె, సంతూర్ సోప్, కోల్గేట్ స్ట్రాంగ్ పేస్ట్,పాండ్స్ పౌడర్, సర్ఫ్ ఎక్సెల్ సోప్స్ (3), అజయ్ టూత్ బ్రష్, టంగ్ క్లీనర్, టెట్మసాల్ సోప్, హిందులేఖ శాంపూలు,దువ్వెన కలిగిన కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమములో ఏ పి ఓ పి.జగన్నాధ రావు, ఈ ఈజి.మురళి ఎం.పి.డి.ఓ మరియు పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# నారాయణపురం గ్రామంలో మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరించాలి

**- సిపిఎం**

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరు మండలం తుమ్మల గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఉన్న సోలార్ ట్యాంక్ మోటర్ రిపేర్ అవడంతో గత రెండు నెలలుగా నారాయణపురం గ్రామస్తులు మంచినీటి సమస్యతో బాధపడుతున్నారని, పంచా యతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్ లు మాట్లా డుతూ నారాయణపురం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరిం చేందుకు గతంలో



సోలార్ ట్యాంకులు వేసి పైపులైన్లు ఇవ్వడం జరిగిందని గత రెండు నెలలుగా వాటర్ ట్యాంక్ మోటారు రిపేర్ లో ఉందని అన్నారు. గ్రామస్తులు తుమ్మల గ్రామ పంచాయతీ ఆఫీస్ అనేకమార్లు తిరిగి పంచాయతీ కార్యదర్శి కి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కి విన్న వించుకున్న సందర్భంగా పంచాయతీలో నిధులు లేవని, ఆ సమస్యను మీ పరిష్కారం చేయలేమని దర్శగా సమాధానం చెప్పినటువంటి పరిస్థితి ఉందని అన్నారు. గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసిన తర్వాత రాష్ట్ర సచివాలయం తర్వాత గ్రామ సచివాలయం ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటూ గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు వెనువెంటనే పరిష్కారం చేస్తామని చెప్తున్న సందర్భంగా ఎక్కడి సమస్యలు అక్కడ పేరుకు పోవడం అధికారులకు కనిపించడం లేదా అని అన్నారు. నారాయణపురం గ్రామంలో మంచినీటి సమస్యతోపాటు, వీధిలైట్లు వెలగడం లేదని, విద్యుత్ సమస్య కూడా ఉన్నదని తెలిపారు. గ్రామ సచివాలయంలో నిధుల కొరత ఉంటే పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కా రానికి కృషి చేయాల్సిన అధికారులే చేతులెత్తేస్తుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు.

తక్షణమే పంచాయతీ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని లేని పక్షంలో బుధవారం నాడు గ్రామ స్తులతో ఐటిడి ఏ మందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మొట్టం రాజయ్య, పంతులు, రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీవో

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా చింతూరు మండలం వేగితోట గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాన్ని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ సోమవారం సందర్శించారు.అందులో భాగంగా అంగన్వాడీ కార్యకల పాలను పర్యవేక్షించటం జరిగింది ఇందులో భాగంగా ప్రతి నెల అంగన్వాడీ కేంద్రం లొ జరిగే గ్రోత్ మానిటరింగ్ ని పర్యవేక్షించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు ఎత్తు తుయ్యడం మరియు పెరుగుదల పర్యవేక్షణను ICDS ప్రాజెక్ట్ అధికారిని పి. విజయ గౌరి ఐటీడీఏ పీవో కి వివరించారు.అనంతరం ప్రిస్కూల్ పిల్లలతో




ముచ్చటించి ప్రిస్కూల్ ఆట పాటలను విక్షించారు.ఈ సందర్శన లొ భాగంగా అంగన్వాడీ కేంద్రం భవనం కూడా పర్యవేక్షించారు అంగ న్వాడి కేంద్ర భవనం అసంపూర్ణం గా ఉండడం గమనించి తదుపరి మరమ్మత్తులను వెంటనే పూర్తి చెయ్యవలిసింది గా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని విజయ్ గౌరి సెక్టార్ సూపర్వైజర్ కుమారి దుర్గా ప్రియాంక లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో
# రాణించిన మండల మహిళా ఉద్యోగినిలు

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని, శబరి కొత్తగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు మహిళా ఉద్యోగినులు హైదరాబాద్ నందు ది : 04-1-2025 నుండి 05-1-2025 రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో, వివిధ క్రీడలలో రాణించి మెడల్స్ సాధించినారు.పాయల భవాని, స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ టీచర్ కి రన్నింగ్ 400 మీటర్ల 40 సంవత్సరాల విభాగంలో కాంస్య పథకము సాధించగా, సరియం సునీత, నర్సింగ్ ఆఫీసర్ ట్రిపుల్ జంప్ 35 సంవత్సరాల విభాగంలో కాంస్య పథకము పొందినారు.

వీరు సాధించిన విజయానికి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

# ఎనిమిది లక్షల మంది దివ్యాంగులను దొంగలుగా చిత్రీకరించే ప్రక్రియ నిలుపుదల చేయాలి

**- ముత్యాల పోసికుమార్ డిమాండ్**



**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** రేపటినుండి సుమారు ఎనిమిది లక్షల పైచిలుకుగా ఉన్న దివ్యాంగుల పింఛన్ల తనిఖీ ప్రక్రియలు వెంటనే నిలుపుదల చేయాలని.రాష్ట్రంలో దివ్యాంగ పించను దారులు అంటే దొంగలుగా కూటమి ప్రభుత్వం చిత్రీకరించడం దారుణమని. ఇలాంటి చర్యలు కూటమి ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలని,కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో దివ్యాంగ పింఛన్ పొందుతున్న వారందరూ దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని. కల్లబొల్లి హామీలు ఇచ్చి. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్థిక భారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్ అంటే భయంతో పించన్దారులను దొంగలుగా చూపించే ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభించడం చంద్రబాబు నాయుడు కుటిల బుద్ధికి. వికలాంగుల పట్ల చంద్రబాబు కి ఉన్న వివక్షకు ఈ తనిఖీ ప్రక్రియ ఒక నిదర్శనం అని. వెంటనే తనిఖీ ప్రక్రియ నిలుపుదల చేసి. తగిన చర్యలు చేపట్టకపోతే దివ్యాంగుల తరపున పోరాటానికి సిద్ధమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ తెలిపారు. తల్లికి వందనం ఎగ్గొట్టి. రాష్ట్రంలో ఉన్న తల్లుల ఉసురు.మూట కట్టుకున్న చంద్రబాబు నాయుడు. దివ్యాం గులందర్నీ దొంగలుగా చిత్రీకరించి. వారి ఉసురు మూటకొకట్టుకోకుండా ఉండాలని పోసి కుమార్ హితవు పలికారు.

# పోలీస్ డైరీను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 2025 నూతన సంవత్సర పోలీస్ డైరీని ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటుగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి.ఎం మురళీకృష్ణ, ఇన్స్పెక్టర్(ఎస్.బి) అనసూరి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ (డి సి ఆర్ బి) పవన్ కుమార్ రెడ్డి, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రఘురాం, ఇతర అసోసియేషన్ సభ్యులు,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పి చేతుల మీదుగా అధికారులకు అందజేసారు.

## మృతి చెందిన దళిత కుటుంబాలకు
# కంబాల చేయూత



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల మృతి చెందిన దళిత కుటుంబసభ్యులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పదివేల రూపాయలతో పాటు 50కిలోల బియ్యం అందజేశారు. గోకవరం పాత గుబ్బలమ్మగుడి వద్ద అరుంధతి కాలనీకి చెందిన చీపురుపల్లి నాగరాజు ఇటీవల మృతి చెందాడు. సోమవారం అతని పెద్దకార్యం నిమిత్తం భార్య లక్ష్మీ రాజ్యం, కుటుంబసభ్యులకు 5వేలు రూపాయలు నగదు,25కిలోల బియ్యం రామసేనసభ్యులు బీజేపీనాయకులు వరసాల ప్రసాద్,ఇనకోటి బాపన్నదొర చేతుల మీదుగా అందజేశారు. అలాగే గోకవరం బంగాళపేటకు చెందిన మద్దా డేవిడ్ రాజ్ మృతి చెందగా భార్య మద్దా రత్నం, కుటుంబసభ్యులకు 5వేలు రూపాయలు నగదు,25కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేనసభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, మందపాటి సతీష్ కుమార్, ఏనుగుల శ్రీను, బరకట్టి రాజు, కొల్లపు చందు , పిల్లి హర్ష, తారక్, మోహన్, వజ్రంగి మురళి తదితరులు పాల్గొన్నారు.

# 30 నుంచి శతచండీసహిత సూర్యారాధన



**- ఫిబ్రవరి 4 న రథసప్తమి, సూర్య జయంతి**
**- 8,9,10 తేదీల్లో మహాలక్ష్మి ఆరాధన**
**- క్యాలెండర్ ఆవిష్కరించిన బ్రహ్మశ్రీ వడలి కుమార్ శర్మ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమస్త జీవకోటికి ఆరోగ్యప్రదాత,ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడికి ప్రీతికరమైన మాఘమాసాన్ని పురస్కరించుకుని కొంతమూరులోని పద్మాక్షి నగర్ లో ఈనెల 30 వ తేదీ నుంచి ఫిబ్రవరి 12 వరకు శత చండీ సహిత సూర్యారాధన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు పద్మాక్షి సేవా సమితి వ్యవస్థా పకులు బ్రహ్మశ్రీ వడలి కుమార్ శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో పక్షదీక్షగా సూర్యా రాధన జరుగు తుందన్నారు.ప్రతిరోజు త్రిచ మహాసౌర, అరుణ పూర్వక సూర్యన మస్కారాలు, హెూమాలు జరుగు తాయని వెల్లడించారు.దీనిలో భాగంగా ఫిబ్రవరి 4న రథసప్తమి, సూర్య జయంతి నిర్వ హించి స్వామివారికి పంచామృత అభిషేకం, విశేష పుష్పా లతో అర్చన జరుగు తుందని, 8,9,10 తేదీల్లో మహాలక్ష్మి ఆరాధన జరుగుతుందని, తామర పువ్వులతో సకల దారిద్ర్య నివృత్తి, ఐశ్వర్య ప్రాప్తి కలుగు తుందన్నారు. మహాలక్ష్మి హెూమాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. అలాగే విద్యా వ్యాపార, కోర్టు విజయం, ఆరోగ్య, ఆయుష్మ, ఉద్యోగ అభివృద్ధి కోసం శత చండీ పారాయణలు,10 చండీ హెూ మాలు నిర్వహిస్తామని నిర్వాహకులు వడలి కుమార్ శర్మ వివరించారు.ఫిబ్రవరి 12 వ తేదీన సామూహిక సూర్య కల్యాణం అనంతరం పూర్ణా హుతి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేవారు ముందుగా గోత్ర నామాలు తెలియచేసి రశీదు పొందాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం 11.30 గంటలకు భక్తులు సూర్య తీర్థ ప్రసాదాలు స్వీకరించి సూర్యా నుగ్రహం పొందాలని కోరారు.ఈనెల 30 వ తేదీ ఉదయం 8.30 గంట లకు భక్తులంతా యాగ సంకల్పంలో పాల్గొనాలని వడలి కుమార్ శర్మ కోరారు. ఈసంద ర్భంగా పద్మాక్షి సేవా సమితి రూపొందించిన క్యాలెండరును సోమ వారం ఆవిష్కరించారు. కార్యక్ర మంలో న్యాయ వాది పి.ఎల్.ఎన్.ప్రసాద్, దేవీ ప్రకాష్, ఈవని కాశీ విశ్వేశ్వరరావు దంపతులు, భీమా శంకరం, వారణాసి సతీష్ శర్మ, కృష్ణ, పి.నా రాయణ, స్వామి, జి.కొండబబు, మూర్తి పాల్గొన్నారు.

# పేపర్ మిల్లు యాజమాన్యం మొండి వైఖరి మారాలి

**- సమ్మెకు జక్కంపూడి రాజా, శివరామ సుబ్రహ్మణ్యం సంఘీభావం**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పేపరు మిల్లు యాజమాన్యం మొండి వైఖరి విడనాడి కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,ఎపిఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం డిమాండ్ చేసారు. వేతన ఒప్పందం జాప్యం చేస్తూ రావడంతో గత్యంతరం లేక కార్మికులు బాధతో సమ్మెకు దిగి రోడ్డెక్కారని వారు పేర్కొన్నారు. పేపర్ మిల్లు కార్మికులకు సంబంధించిన కార్మిక సంఘాల నాయకులతో సోమవారం మధ్యాహ్నం సమావేశమయ్యి అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ నాయకులు వచ్చి పిలుపు ఇస్తే వచ్చిన ఉద్యమం కాదని,కార్మికులు వాళ్ళంతట వాళ్ళ సమ్మెకు దిగారన్నారు. జయ కృష్ణ,ప్రవీణ్ చౌదరి అనే వ్యక్తులు మిల్లులో ఉండి సంస్థను అమ్మేసే కార్యక్రమం చేపడుతున్నారని కార్మికుల సంక్షేమానికి వారి ఇరువురు



తూట్లు పొడుస్తున్నారన్నారు. తమకు జరుగుతున్న అన్యాయం మీద ఓపిక పట్టి పట్టి చివరకు తిరుగుబాటు వచ్చిందని ఆయన అన్నారు. యాజమాన్యం దిగిరాకపోతే సహించేదిలే దన్నారు.లాకౌట్ ప్రకటిస్తామని చెప్పేస్తే ఎవరూ ఇక్కడ భయపడే పరిస్థితి లేదన్నారు. కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి లాభాలు రావడానికి దోహదం చేసారని ఆయన అన్నారు.చట్టాలను అతిక్రమించి పనిచేస్తా మంటే సహించేదిలేదని రాజా హెచ్చరించారు. కార్మికులకు ఉపయోగం కలగాలని, యాజమాన్యానికి కూడా లాభం రావాలని తాము కోరుకుంటామని అయితే డబ్బులు ఎత్తుకుపోతాం, కష్టం కార్మికులదే అనే ధోరణిలో వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం వచ్చాక గడిచిన ఏడునెలలుగా చాలా ఓపికగా కార్మికులు వేచి ఉన్నారని ఆయన చెబుతూ,కూటమి ప్రజాప్రతినిధులు కూడా కార్మికుల న్యాయ బద్ధమైన కోర్కెలు అర్ధం చేసుకుని, కార్మికుల వైపు నిలబడాలని ఆయన కోరారు.రాబోయే రెండు రోజుల్లో సానుకూల ప్రకటన యాజమాన్యం నుంచి రాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామని రాజా చెప్పారు. ఈ సందర్భంగా శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కార్మికుల ఉద్యమం న్యాయ పరంగా జరుగుతోందని, ఓపికతో ఎదురుచూసి చివరకు సమ్మెకు దిగారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అరుణ్ కుమార్, వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది తర్వాత రౌడీ స్టార్ మరోటి..!



గత ఏడాది ఫ్యామిలీ స్టార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ఆ సినిమా నిరాశ పరచ డంతో తదుపరి సినిమాల విషయంలో ఆచితూచి వ్యవహరి స్తున్నాడు. ఫ్యామిలీ స్టార్ సినిమా తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సినిమాను విజయ్ దేవరకొండ చేస్తున్నాడు. గత ఏడాది కాలంగా ఆయన ఆ ఒక్క సినిమాతోనే బిజీగా ఉన్నాడు. ఆ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ఆయన హీరోగా మరో సినిమా ప్రారంభం కాబో తుంది. గతంలో ట్యాక్సీవాలా సినిమాను రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ చేసిన విషయం తెల్సిందే. అతడి దర్శకత్వంలోనే రౌడీ స్టార్ మరో సినిమా రూపొంద బోతుంది. టాక్సీవాలా అన్యూహ్య పరిణామాల నేపథ్యంలో విడుదల అయ్యింది. సినిమాకు మంచి పేరు వచ్చింది. విమర్శకుల ప్రశంసలు లభించాయి. కానీ కమర్షియల్‌గా చిన్న అసంతృప్తి మిగిలింది.

ఆ అసంతృప్తిని సైతం శ్యామ్ సింగరాయ్ సినిమాతో బ్రేక్ చేసిన దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ ఇప్పుడు విజయ్ దేవరకొండతో సినిమాకు రెడీ అవుతున్నాడు. గత ఆరు నెలలుగా ఈ సినిమా అదుగో ఇదుగో అంటూ వాయిదా పడు తూ వచ్చింది. ఎట్టకేలకు విజయ్ దేవరకొండ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో షూటింగ్ ప్రారంభంకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ దాదాపుగా పూర్తి అయ్యిందని సెట్స్ నిర్మాణం సైతం పూర్తి అయినట్లు సమాచారం అందుతోంది. ఫిబ్రవరిలో విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యాన్ కాంబోలో మూవీ పట్టాలెక్కబోతుంది.

## మేఘా శుక్లా ప్రత్యేకమైన ఫ్యాషన్ ఎంపికలు



మేఘా శుక్లా తన ప్రత్యేకమైన ఫ్యాషన్ ఎంపికల కోసం ప్రత్యేకంగా నిలుస్తుంది. ఆమె సాధారణ శైలిని మించిన శైలిని ప్రదర్శిస్తుంది. ఆమె వార్డ్రోబ్ ప్రతి దుస్తులను దాని స్వంత ప్రకటనగా చేయడం ద్వారా సృజనాత్మకతను ప్రతిబింబిస్తుంది. మేఘా శుక్లా ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీలో మంచి ఆదరణ పొందుతోంది. ఆమె తన నటనా నైపుణ్యం మరియు శక్తివంతమైన వ్యక్తిత్వంతో చాలా మంది హృదయాలను కొల్లగొట్టింది. టెలివిజన్ షోలలో చిన్న చిన్న పాత్రలతో తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె తన కెరీర్‌ను నిర్మించుకోవడానికి చాలా కష్టపడింది. సోషల్ మీడియాలో మేఘా శుక్లా తళుక్కున మెరిసింది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో బలమైన ఉనికిని కలిగి ఉంది. ఆమె చిత్రాలు తరచుగా ఆమె ఫ్యాషన్ ఎంపికల గురించి సంభాషణలను రేకెత్తిస్తాయి. ఆమె లుక్‌పై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆమె శైలి చేరుకోవడం కష్టతరమైన ప్రమాణాన్ని సెట్ చేస్తుందా అని కొందరు ఆశ్చర్య పోతున్నారు. ఆమె ఇటీవలి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ దాని సాధారణం ఇంకా చిక్ వైబ్‌తో దృష్టిని ఆకర్షించింది. ఆమె ప్రత్యేకమైన డిజైన్‌ను కలిగి ఉన్న సున్నితమైన, తేలికపాటి చొక్కా ధరించింది. చక్కదనం మరియు సౌలభ్యం మధ్య సమ తుల్యతను కలిగి ఉంది.

## ఈసారి పక్కా ప్లానింగ్‌తో బుట్ట బొమ్మ !

బుట్ట బొమ్మ పూజా హెగ్డేని టాలీవుడ్ దూరం పెట్టినా కూడా మొన్నటిదాకా ఒకటి రెండు అవకాశాలతో సరిపెట్టుకున్న అమ్మ డు ఇప్పుడు ఏకంగా ఐదారు సినిమాలతో బిజీ బిజీగా మారింది. బాలీవుడ్‌లో షాహిద్‌కపూర్‌తో దేవా సినిమా చేస్తున్న అమ్మడు ఆ సినిమా తర్వాత రెండు ఆఫర్లను పట్టేసింది. ఇక కోలీవుడ్‌లో దళపతి విజయ్ సినిమాతో పాటుగా సూర్య రెట్రోలో కూడా నటి స్తుంది. ఈ సినిమాలతో అక్కడ కూడా మళ్లీ తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది అమ్మడు. పూజా హెగ్డే ఈసారి పక్కా ప్లానింగ్‌తో సినిమాలు చేస్తుందని అనిపిస్తుంది. ఒకప్పుడు గ్లామర్ కే ప్రాధాన్యత ఇస్తూ సినిమాలు చేసిన అమ్మడు ఇప్పుడు నటనా ప్రాధా న్యత ఉన్న పాత్రలను కూడా చేయాలని భావి స్తుంది. ఈ క్రమంలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే తన సినిమాల అవకాశాల గురించి రీసెంట్‌గా మాట్లాడింది. తన కెరీర్ సంతృప్తికరంగా ఉందని అంటున్న అమ్మడు. పాత్రల ఎంపిక కాదు అందులో జీవించడం ముఖ్యమని అంటుంది. అంతేకాదు ప్రొఫెషనల్‌గా ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉన్నా అంటుంది పూజా. సినిమాలో పూజా హెగ్డే ఉంది అంటే గ్లామర్ షో తప్పనిసరి అని ఫిక్స్ అయ్యారు ఆడియన్స్. అలాంటిది అమ్మడు పాత్ర ప్రాధాన్యత ఉంటేనే గ్లామర్ షో చేస్తానని అంటుంది. అది కొంతమేరకు మంచిదే అయినా అమ్మడి ఫై షోకి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు కాబట్టి వాళ్లని నిరాశ పరచకుండా ఉంటే బెటర్ అని చెప్పొచ్చు.



## పాకిస్థాన్‌లో పుట్టి భారత క్రికెట్‌ను నిలబెట్టిన ధీరుడు !



భారత క్రికెట్ ప్రస్థానంలో అతనో సంచలనం. అతని కెప్టెన్సీ ఓ చరిత్ర. అతని ఆల్‌రౌండ్ ప్రదర్శన అమోఘం.! ఒక్కమాటలో చెప్పాలంటే.. '1983 ప్రపంచకప్ భారత్ గెలిచింది' అనేకన్నా 'కపిల్‌దేవ్ గెలిపించాడు' అనడంలో ఎలాంటి సందేహం లేదు.! విండీస్‌తో జరిగిన నాటి ఫైనల్లో వివ్ రిచర్డ్స్ క్యాచ్‌ను కపిల్ దేవ్ అందుకున్న తీరును నాటి క్రికెట్ అభిమానులు ఇప్పటికి మర్చిపోలేరు.! ఈ విజయంతో భారత క్రికెట్ చరిత్ర మలుపు తిరిగింది. ఆటగాళ్లకు కనీసం బూట్లు కూడా కొనివ్వలేని దయనీయ స్థితిలో ఉన్న భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ).. నేడు యావత్ క్రికెట్ ప్రపంచాన్ని శాసిస్తోందన్నా.. మనదేశంలో క్రికెట్ ఓ ఆటగా కాకుండా మతంలా మారిందన్నా.. దానికి కారణం ఈ 1983 ప్రపంచకప్ విజయమే.! ఈ అపూర్వ విజయాన్నందించిన కపిల్ దేవ్ నేడు(జనవరి 6) 65వ పుట్టిన రోజు జరుపుకుంటున్నాడు. ఈ సందర్భంగా అభిమానులు కపిల్ పాజీకి బర్త్ డే విషెస్ చెబుతూ.. అతని ఆటను గుర్తు చేసుకుంటున్నారు.పాక్‌లో పుట్టిన కపిల్ దేవ్ టీమిండియా కెప్టెన్‌గా భారత క్రికెట్ గతిని మార్చిన కపిల్ దేవ్.. పాకిస్థాన్‌లోని రావల్పిండి సమీపంలోని ఓ గ్రామంలో 1959 జనవరి 6 జన్మించాడు. దేశ విభజన సమయంలో వారి కుటుంబం భారత్‌కు వలస వచ్చి చండీగడ్‌లో స్థిరపడింది. తండ్రి రాంలాల్ భవనాలకు సంబంధించిన కలప వ్యాపారం చేసేవాడు. డి.ఏ.వి.కళాశాలలో విద్యనభ్యసించిన కపిల్ దేవ్‌కు 1979లో రోమీ భాటియా పరిచయం అయింది. 1980లో ఆమెను వివాహం చేసుకున్నాడు. 1996లో కపిల్ దంపతులకు అమియాదేవ్ అనే కూతురు జన్మించింది. దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన కపిల్ దేవ్ 1978లో భారత జట్టులో అడుగుపెట్టారు. అక్టోబర్ 1న పాకిస్థాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టారు. అదే నెలలో 16న పాకిస్థాన్‌తో కెరీర్‌లో తొలి టెస్టు మ్యాచ్ ఆడారు. అక్కడి నుంచి భారత క్రికెట్ జట్టులో మంచి పేస్ ఆల్‌రౌండర్‌గా స్థిరపడిపోయారు. సిరీస్‌లోని మూడో టెస్టులో 33 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు.

## బుమ్రా.. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆడుతాడా?



ఆస్ట్రేలియా పర్యటనలో ఎదురైన ఘోర పరాజయంతో తీవ్ర నిరాశలో ఉన్న టీమిండియా అభిమానులను మరో విషయం కలవరపెడుతోంది. ఆసీస్ పర్యటనలో వెన్ను గాయానికి గురైన టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. అప్‌కమింగ్ ఐసీసీ టోర్నీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆడుతాడా? లేదా? అనే విషయం ఆందోళనకు గురి చేస్తోంది. ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరిగిన ఐదో టెస్ట్‌లో జస్‌ప్రీత్ బుమ్రాకు వెన్ను నొప్పి తిరగబెట్టిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయడంతో అతని బ్యాక్‌పై అధిక లోడ్ పడింది. ఆఖరి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లోనే అసౌకర్యానికి గురైన బుమ్రా.. వెంటనే ఫిజియోలకు సమాచారమిచ్చాడు.దాంతో అప్రమత్తమైన బీసీసీఐ మెడికల్ టీమ్ అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లి స్కానింగ్ తీయించారు. బుమ్రా తిరిగి వచ్చి బ్యాటింగ్ చేసినా.. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయలేదు. బుమ్రా గైర్హాజరీలో స్వేచ్ఛగా ఆడిన ఆసీస్ ఆఖరి టెస్ట్‌ను 6 వికెట్ల తేడాతో గెలిచి 3-1తో సిరీస్ కైవసం చేసుకుంది. ఈ గెలుపుతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను కూడా దక్కించుకుంది. ఈ సిరీస్‌లో టీమిండియా ఓడినా.. బుమ్రా 9 ఇన్నింగ్స్‌ల్లో 32 వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. దాంతో అతనిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే బుమ్రా వెన్ను గాయంతో బాధపడుతున్నాని, అతన్ని బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తుందని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పాడు. ఆ తర్వాత అతని గాయానికి సంబంధించిన అప్‌డేట్ ఎవరూ ఇవ్వలేదు. బీసీసీఐ కూడా ఇప్పటి వరకు బుమ్రా ఫిట్‌నెస్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. స్కానింగ్ రిపోర్ట్‌ల్లో ఏం వచ్చింది? బుమ్రా గాయం తీవ్రత ఎక్కువగా ఉందా? మాములు గాయామా? అనే సందేహాలు అభిమానులను వెంటాడుతున్నాయి. ఒకవేళ బుమ్రాకు గ్రేడ్ 1 గాయి అయితే అతనికి 3 వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లకు బుమ్రా దూరంగా ఉంటాడు.నేరుగా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతాడు. కానీ గ్రేడ్ 2 గాయం అయితే మాత్రం బుమ్రా కోలుకోవడానికి 6 వారాల నుంచి 3 నెలల సమయం పడుతోంది. అదే జరిగితే ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తానికి బుమ్రా దూరం కావాల్సి ఉంటుంది. అదే జరిగితే టీమిండియాకు ఎదురుదెబ్బే. బుమ్రా లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా రాణించడం చాలా కష్టం. గతంలోనూ బుమ్రా వెన్ను గాయంతో సుదీర్ఘ కాలం పాటు భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. ఈ క్రమంలోనే బుమ్రాకు ఏం కాకుడదని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలం జి భావరం గ్రామంలో నివాసం ఉండే, అయితఅప్పల ప్రభాకర ఆనందబాబు వయసు 59 సంవత్సరాలు గల అతను సిరిపురం గ్రామంలో ఉన్న చిక్కాల దొరబాబు రొయ్యల చెరువుల దగ్గర పనిచేస్తు. ఈరోజు ఉదయం 9.00 గంటలకు దొరబాబు చెరువుల వద్దకు పనికి వెళ్లిఅక్కడ మధ్యాహ్నం సుమారు 2.30 గంటలకు రొయ్యల చెరువులో రొయ్యలకు మేత వేస్తుండగా ఫైబర్ బోటు ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగిపోవడంతో ఆనంద బాబు చెరువులో పడి మునిగిపోయడు అది చూసిన పక్క చెరువులో రొయ్యల మేత వేస్తున్న బోడపాటి దుర్గాప్రసాద్, ఊబా బుల్లి రాజులు వెంటనే చెరువులో దిగి ఆనంద బాబును బయటికి తీసే సరికి చనిపోయి ఉన్నాడని మృతిని పెద్దకొడుకు అయిత సాగర్ రిపోర్టు ఇచ్చాడు. ఈ విషయం పై కరప ఎస్ ఐ, టి. సునీత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## బెనిఫిట్ షోలపై జీవోను వెంటనే రద్దు చేయాలి

**కాకినాడ జిల్లా సిపిఎం నాయకులు టేకుమూడి ఈశ్వరరావు**

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం బెనిఫిట్ షోలకు నిర్వహించుకోవడానికి అనుమతులు జారీ చేసింది. కాకినాడ జిల్లా సిపిఎం నాయకులు టేకుమూడి ఈశ్వరరావు మాట్లాడుతూ తాళ్లరేవులో ప్రభుత్వం ఇచ్చిన ఈ జీవో ద్వారా బెనిఫిట్స్ కి అర్ధమే మారిపోతుందని, గతంలో బెనిఫిట్ షో ద్వారా వచ్చే ఆదాయాన్ని ఏదో ఒక సామాజిక కార్యక్రమానికి వినియోగించడం జరిగేదని, ప్రస్తుతం ప్రభు త్వం ఇచ్చిన జీవో కేవలం నిర్మాతలకు మాత్రమే లాభాలు కూర్చొలా ఉందని అన్నారు. సినిమా టికెట్ల ధరల విషయంలో ఒక విధి విధానంలో ఉండాలని, డిమాండ్ సప్లై ని బట్టి ధరలు పెంచుతామని చెప్పడం అంతే అభిమానులను, సినిమా వీక్షించే వారిని దోచేయడమేనని అన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే జీవని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## టీమిండియా ఓటమికి కారణం అదే: సౌరవ్ గంగూలీ



ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓటమికి బ్యాటింగ్ వైఫ ల్యమే కారణమని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో పరుగులు చేయడం చా లా ముఖ్యమని, 170, 180 పరుగులు చేస్తే విజయాలు దక్కవన్నా డు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1తో గెలుచుకున్న విషయం తెలిసిందే. సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో ఆసీస్ 6 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించింది. ఈ విజయంతో సిరీస్‌తో పాటు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకుంది. ఈ పరాజయం నేపథ్యంలో టీమిండియా ఆటగాళ్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే భారత ఘోర పరాజయంపై స్పందించిన గంగూలీ.. ఈ ఓటమికి ఏ ఒక్కరినో నిందించలేమన్నాడు.'బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా సరిగ్గా బ్యాటింగ్ చేయలేదు. టెస్ట్ క్రికెట్‌లో విజయాలు సాధించాలంటే బ్యాటింగ్ బాగా చేయాలి. ఎక్కువ పరుగులు నమోదు చేయాలి. 170, 180 పరుగులు చేస్తే విజయాలు దక్కవు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com